ANDHRA JYOTI, Vijayawada. Regd. No. H 543

ఉదయం 122421

Telephone : 4343

చందా రేట్లు

	పేపెంట్ ద్వారా రు. న.పై.	పోస్టుద్వారా రు. న.పై
ఒక మాసానికి	3-75	4-25
మూడు మాసాలకు	11-25	12-75
ఆరు మాసాలకు	22-50	25-50
సంవత్సరానికి	45-00	50-00

సర్క్యులేషన్ మేనేజర్
ఆంధ్రజ్యోతి, పో. బా. నెం. 334, విజయవాడ-2.

ఆంధ్రజ్యోతి

ఎడిటర్ : నార్ల వెంకటేశ్వరరావు

ఎండిన్

అన్ని సైజుల ప్యాకింగ్‌లోను రెడీ గా వుండండి
లభించును. అన్నిచోట్ల డీలర్లు కావలెను
వివరములకు

RAM MOHAN ENTERPRISES

వీరభద్రపురం, రాజమండ్రి. | ఏలూరు రోడ్, విజయవాడ-2 | స్టాల్ నం. 11, ఫతే మైదాన్, హైద్రాబాద్

సంపుటి 8 :: సంచిక 74 | విజయవాడ, సెప్టెంబర్ 14. 1967 గురువారం | 6 పేజీలు :: 12 పైసలు

రాష్ట్ర మంత్రివర్గంపై శాసనసభలో అవిశ్వాస తీర్మానం

అధికార పరిరక్షణకు అవినీతి, ఆశ్రిత పక్షపాతం సాధనంగా ఉపయోగించుకుంటున్నట్టు ఆరోపణ

ప్రజా సమస్యల పరిష్కారంలో బ్రహ్మానందరెడ్డి ప్రభుత్వం విఫలమైనట్టు శ్రీ లచ్చన్న విమర్శ

కొందరు మంత్రులపై తీవ్రమైన ఆరోపణలు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్ సెప్టెంబర్ 13—

రాష్ట్ర ప్రభుత్వం మీద ప్రవేశ పెట్టబడిన అవిశ్వాస తీర్మానంపై నేటి ఉదయం శాసన సభలో చర్చ ప్రారంభమైంది.

ప్రతిపక్ష నాయకుడు శ్రీ గొట్టు లచ్చన్న చర్చను ప్రారంభిస్తూ బ్రహ్మానందరెడ్డి ప్రభుత్వం ప్రజాసమస్యల పరిష్కారంలో పూర్తిగా విఫలమైందని, పరిపాలించే శక్తి దానికి ఎంత మాత్రం లేదని ఋజువు చేసుకున్నదని విమర్శించారు

తమ అధికారాన్ని స్థిరపరచుకోడానికి శ్రీ బ్రహ్మానందరెడ్డి మంత్రివర్గం అవినీతి, లంచగొండితనం, ఆశ్రిత పక్షపాతాలకు పెద్దపీట వేస్తూ ఖరులను విచ్చలవిడిగా రెచ్చగొడుతున్నదని ప్రతిపక్షాలు నేడు శాసనసభలో తీవ్రంగా ఆరోపించాయి

కొందరు మంత్రులపై ప్రతిపక్ష సభ్యులు నేటి చర్చ సందర్భంలో తీవ్రమైన ఆరోపణలు చేశారు.

ప్రభుత్వ అవినీతి అవిశ్వాసతీర్మానాన్ని ప్రవేశ పెట్టడానికి సభ అనుమతించింది. కేవలం ఇద్దరు సభ్యులు తీర్మానాన్ని వ్యతిరేకించారు. అనంతరం తీర్మానాన్ని ప్రవేశ పెట్టడానికి కారణాలను అయిదవవంతు సంఖ్యకంటే ఇది ఎక్కువగానే ఉంది.

అవిశ్వాస తీర్మానానికి సభ అనుమతివ్వగానే ఈ తీర్మానంపై పెట్టిన చర్చ జరగాలని ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి కోరారు

ముఖ్యమంత్రి కోరికకు ప్రతిపక్ష సభ్యులు కూడా హర్షం వెలిబుచ్చారు.

చర్చ వివరాలు

అవిశ్వాస తీర్మానంపై చర్చను ప్రారంభించిన ప్రతిపక్ష నాయకుడు శ్రీ గొట్టు లచ్చన్న ఆదనపు శిస్తు విధించు శిస్తు వసూలు చట్టం. మద్యపాన నిషేధాన్ని తీవ్రవిధానాలతో అంటిస్తూ పాలకులు ప్రజలకు కలిగించిన నష్టాలు వసూలుచేసి వంచుకొంటున్నట్టు ఆరోపించారు:

నుమారు 90 నిమిషాలపాటు అనర్గళంగా కొనసాగించిన ప్రసంగంలో ఎలుగెత్తి "అహంకారం, అహంకారం" ఈ ప్రభుత్వంలో మనిషిలాంటి వున్నవని, హృదయం పాషాణమైపోయినదని పేర్కొంటూ ఇప్పుడు తేనున్న పాపాలన్నిటికీ "పాయశ్చిత్తం" ఒకనాటికైనా తప్పదని హెచ్చరించారు.

"కాంగ్రెసు ప్రభుత్వ పతనం ఉత్తర హిందూస్తానంనుంచి ప్రారంభమైనది హిమాలయాలనుంచి పుట్టిన ప్రవాహం హిందూ మహాసముద్రంలో కలుపేలోపల మీరు కాపురిని పెట్టుకొనిపోవడం తప్పదు" అని శ్రీ లచ్చన్న హెచ్చరించారు.

శ్రీ లచ్చన్న ప్రసంగంలో ఆవేదన, ఆవేశం రెండూ మిళితమై ఉన్నాయి తన ప్రసంగం మొదటి అరగంటలో అదనపు శిస్తు పట్టం పూర్వాపరాలు, దాటినంచి నేటి వరకు జరిగిన పరిణామాలు ఆయన వివరించారు.

కాస్త్రతంగా కాంగ్రెసు పార్టీ అధికారంలో ఉండడంవల్ల ప్రతి ఎన్నికలు వాదనను కూడా శ్రద్ధగా ఎదిరించే పక్షాలు ప్రజాభిప్రాయం ప్రవేశ పెట్టవలసిందిగా శ్రీ లచ్చన్న ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు.

శ్రీ లచ్చన్న తన ప్రసంగంలో ఇంకా ఇలా అన్నారు:

"ఎన్నికల ముందు భూమిశిస్తు రద్దు చేస్తామని ఈ విషయం ఎన్నికల అనంతరం ఎదిరించి దగలమని ముఖ్యమంత్రి అన్నారు. అంటే ఎన్నికల తదుపరి శిస్తురద్దు చెయ్యగలరనే దురభిప్రాయాన్ని ప్రజలలో కల్పించి వారిని మోసంచేసి ఓట్లు వంచాడిందారు.

అదనపు శిస్తువిధం కొట్టివేస్తే వసూలు చేసిన డబ్బు ముదరా ఇవ్వాలనుకుని హైకోర్టులో వాగ్దానం చేసి, సుప్రీంకోర్టు దాకా కొట్టివేసిన తదనంతరం అది ముదరా ఇవ్వకుండా, రైతు చెల్లించ వలసినదానికి వరిపెట్టకుండా ఉండడమే కాక బలాత్కారంగా పాత పద్ధతి ప్రకారం వసూళ్లకు పూనుకున్నారు. ఇచ్చివేసినట్టు దేశ రక్షణ పథకాన్ని వినియోగించి పైర పహారం చేస్తున్నారు."

"శిస్తు విధానం అశాస్త్రమని శ్రీ రాజాజీ రంగా తప్పలేదు కరాచీ కాంగ్రెసు సమావేశంలో గాంధీజీ చెప్పారు. గాంధీకి పేరు చెప్పుకునే కాంగ్రెసు వారికి ఆయన మాటపై గౌరవం లేదు"

పాలవరప్రాజెక్టు, మత్స్యశాఖ రేమనింగ్ ప్రజలకు ఏ మాత్రం మేలు చెయ్యడం లేదంటూ "పోస్టమార్టం" (నంజేయశాఖ) శాఖ ప్రజలకు "శోష" తెచ్చి పెడుతున్నట్టు శ్రీ లచ్చన్న అభివర్ణించారు.

"మద్యపాన నిషేధంవల్ల కోట్ల రూపాయల ఆదాయం పోగా అరాజకం అవినీతి, పట్టాన్ని దిక్కరించే మనస్తత్వం ప్రబలిపోతున్నది. ఉద్యోగులకు కూడా శాసనంపై

(మిగిలిన 8వ పేజీలో)

నాథూలా వద్ద తిరిగి సంఘర్షణ

12 గంటల విరామం తర్వాత

మూడుగంటలసేపు ఉధృతంగా కాల్పులు

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 13—

12 గంటల విరామానంతరం నాథూలా కనుమవద్ద భారత చైనా సైనికుల మధ్య నేటి రాత్రి 2-30 గంటలకు సంఘర్షణ జరిగినదని రక్షణ శాఖ ప్రతినిధి ఒకరు నేడిక్కడ తెలియజేశారు. సంఘర్షణ భారతభూభాగంలోనే జరిగినట్టు తెలుస్తున్నది.

సంఘర్షణ పారంభమైన కొద్దిసేపటికి చైనా నుంచి పిరంగులు కాల్పబడ్డాయి.

మూడు గంటలపాటు అవిరామంగా కాల్పులు జరిగిన అనంతరం పరిస్థితిలో కొంత ఉద్రిక్తత సడలినట్టు తెలుస్తున్నది.

సిక్కిం, భూటాన్‌లలో ఇండియా ప్రభుత్వాధికారి శ్రీ ఎస్ బాలచంద్రమీనన్ నిన్న పరిహద్దు అగ్రగ్రామాలను సందర్శించిన అనంతరం సిక్కిం రాజధానిలో హోగ్యాంగ్‌లో తలుచుకున్నారు.

ఈ సమావేశం సామాన్యంగా అప్పుడప్పుడు జరుగుతున్న సమావేశంలాంటిదేనని అభివర్ణించబడింది.

గాంగ్‌టక్‌లో ప్రజాభీష్టం మామూలుగానే కొనసాగుతున్నట్టు తెలుస్తున్నది.

నాథూలావద్ద చైనా భారత సైనికుల మధ్య తిరిగి పారంభమైన కాల్పులనుగురించి రక్షణమంత్రి సర్దార్ స్వర్ణసింగ్ నేటి ఉదయం ప్రధానికి వివరించారు.

రక్షణశాఖ కార్యదర్శి శ్రీ వి. శంకర్ సీనియర్ సైనికాధికారులుకూడా ఈ సమావేశానికి హాజరయ్యారు.

ప్రధాని శ్రీమతి గాంధి పంజాబ్‌లో ఒక రోజు పర్యటన ముగించుకొని గతరాత్రి ఇక్కడకు తిరిగివచ్చారు.

సైనికులు తిరిగి కాల్పులకు దిగడాన్ని బట్టి సర్దార్ కమాండర్ల స్థాయిలో కాల్పుల విరమణకు సంప్రతింపులు జరగాలని ఇండియా చేసిన సూచనను వారు తోసిపుచ్చినట్టు అభిశీలకులు భావిస్తున్నారు.

అసెంబ్లీలో ఛలోక్తులు

శ్రీ లచ్చన్న : మమ్మల్ని పీడిస్తున్న ఈ ప్రభుత్వం అర్థరాత్రే మేము పాటిస్తూ వుంటే, మీ(సభాపతి) అజ్ఞ పాటింపమా?

•

అవిద్దం అడకపోతే కాంగ్రెసులో పచ్చి మంచిపిల్లయినా దొరకవు.

•

అధికారంలో వున్నవాడికి భక్తుడుగా వుంటూ కాజేసినదానిలో రహస్యంగా ఎంచుకొనేవాడు ఈవాడు కాంగ్రెసులో గొప్ప సమర్థుడు.

పీకింగ్ రేడియో మౌనం

టోక్యో సెప్టెంబర్ 13— సిక్కిం సరిహద్దులో నాథూలా కనుమవద్ద చైనా భారత సైనికుల మధ్య విన్న కాల్పులు ఆగిపోయిన దానిని గురించి పీకింగ్ రేడియో ఎట్టి వ్యాఖ్య చేయలేదు. కాని చైనా భూభాగంలోకి ఇండియా సైనికులు చొచ్చుకొనివచ్చి చైనా సైనికుల మీద కాల్పులు జరపడం వల్ల సంఘర్షణ ప్రారంభమైనట్టు ఆకాశవాణి తిరిగి ఆరోపణ చేసింది.

రెండు రోజుల పాటు జరిగిన ఈ సంఘర్షణలు ఇండియా అభివృద్ధి విరోధకులు

(తొలివార్తలు 3వ పేజీలో)

అమెరికా సామ్రాజ్యవాదులు పోలెయిట్ రివిజనిస్టుల అదేశాలను పురస్కరించుకొని ప్రారంభించినట్టు అని ఆరోపించింది.

కాల్పులలో 38 మంది చైనా సైనికులు మరణించినందుకు విరసవగా టిబెట్ రాజధాని లాసాలో వేలాది విప్లవకారులు, రెడ్ గార్డులు ప్రదర్శనలు జరిపినట్టు నవ చైనా వార్తా సంస్థ ప్రకటించింది. అయితే పీకింగ్‌లో ఇండియా కార్యాలయం ముందు జరిగిన ప్రదర్శనలను గురించి నవ చైనా వార్తా సంస్థ ఎటి వ్యాఖ్య చేయలేదు.

అమెరికన్ నాయకులతో దేశాయ్ చర్చలు సమాప్తి

జాన్సన్‌తో తాను ప్రయోజనకరమైన సంభాషణలు జరిపినట్టు వివరణ

ఇండియా రక్షణ వ్యయం, పాకిస్తాన్‌తో సంబంధాలు, వియత్నాం సమస్యలు ప్రస్తావనకు వచ్చినవట

వాషింగ్టన్, సెప్టెంబర్ 12—

వైట్ హౌస్‌లో ప్రెసిడెంట్ జాన్సన్‌తో నిన్న నాయంత్రం 55 నిమిషాలు చర్చలు జరపడంతో అమెరికన్ నాయకులతో భారత ఉపప్రధాని శ్రీ మురార్జీ దేశాయి చర్చలు ముగిసినవి.

అభివృద్ధిలో ఇండియా వెనుకబడడానికి కారణం పాలకుల అసమర్థత కాదని దూర దృష్టిమే దానికి కారణమని అమెరికన్ నాయకులకు నచ్చచెప్పడంలో శ్రీ దేశాయి కృతకృత్యులైనారు.

జాన్సన్‌తో సమావేశానంతరం శ్రీ దేశాయి పత్రికలవారితో మాటాడుతూ తాము "ప్రయోజనకరమైన" చర్చలు జరిపినట్టు తెలియజేశారు.

ప్రెసిడెంట్ జాన్సన్‌తో శ్రీ దేశాయి చర్చలలో వియత్నాం సమస్య కూడా ప్రస్తావనకు వచ్చినట్టు తెలుస్తున్నది.

వివిధ సమస్యలపై అమెరికా వైఖరి గురించి శ్రీ దేశాయి. జాన్సన్‌కి వివరించినట్టు తెలుస్తున్నది

ప్రెసిడెంట్ జాన్సన్‌తోపాటు వైస్ ప్రెసిడెంట్ హంఫ్రీ విదేశాంగమంత్రి డీన్‌రస్క్ వ్యవసాయశాఖ మంత్రి ఫ్రీమన్, ప్రపంచం బ్యాంకు అధ్యక్షుడు జార్జి డబ్ల్యు అంతర్జాతీయ ద్రవ్యనిధి మేనేజింగ్ డైరెక్టర్ మాక్ డొనాల్డ్ శ్రీ దేశాయి కలసుకొన్నారు.

శ్రీ దేశాయి ఇంకా రక్షణమంత్రి మెక్ నమారాను, పెంటాగన్ విదేశ సంబంధాల అధ్యక్షుణ్ణి కలుసుకొనవలసి వున్నది.

శ్రీ దేశాయి బాలా కార్యక్రమాలతో పాలొంటున్న దృష్ట్యా అమెరికన్ నాయకులతో అన్ని అంశాలపైన క్షుణ్ణంగా చర్చించలేకపోయినట్టు తెలుస్తున్నది.

అయితే రక్షణ వ్యయం ఇండో-పాకిస్తాన్ సంబంధాలతోపాటు పెక్కు సమస్యలపై తన అభిప్రాయాలను అమెరికన్ నాయకులకు శ్రీ దేశాయి వివరించారు.

అమెరికన్ విధానాలను ఇండియా అవగాహన చేసుకొనాలన్న దృష్టితో కొన్ని సమస్యలపై అమెరికా విధానాలను శ్రీ దేశాయికి జాన్సన్ క్షుణ్ణంగా వివరించారు

శ్రీ ఎం. సి. ఆరోగ్యస్థితి

— క్షీణిస్తున్నట్టు ముఖ్యమంత్రి వెల్లడి

హైదరాబాద్, సెప్టెంబర్ 13—

రాష్ట్ర హోం మంత్రి శ్రీ ఎం. సి. సుబ్బారెడ్డి ఆరోగ్య పరిస్థితి గత రెండురోజులలోను మరింత క్షీణించినదని శాసనసభలో నేడు ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి ప్రకటించారు.

మద్రాసులో ప్రయివేట్ నర్సింగ్ హోంలో చికిత్సనొందుతున్న శ్రీ ఎం. సి. సుబ్బారెడ్డి అన్న అతిశయంమీద శస్త్రచికిత్స ప్రక్రియ జరిగినదని అనుమానం చెప్పారు.

శ్రీ ఎం. సి. సుబ్బారెడ్డి చూడడానికి మద్రాసు వెళ్ళాలని తాను అనుకొన్నట్టు, కాని, అవిశ్వాస తీర్మానం వున్నందున ఆగిపోయినట్టు, రెవిన్యూ మంత్రి తాను మద్రాసు వెళ్ళనున్నట్టు ముఖ్యమంత్రి తెలిపారు.

లంగ్ క్యాన్సర్‌తో బాధపడుతున్న శ్రీ సుబ్బారెడ్డి మద్రాసులోని ప్రయివేట్ నర్సింగ్‌హోంలో మూడు నెలలపాటు చికిత్స చేయించుకున్నారు. హైదరాబాద్‌కు గత నెలలో తిరిగివచ్చారు కాని, గత వారంలో ఆయనకు దగ్గు ప్రారంభమైనది అందువల్ల వైద్యపరీక్షనిమిత్తం ఆయన అరవ తేదీన మద్రాసుకు వెళ్ళినట్టు వెళ్ళారు.

డెమోక్రాటిక్ ప్రోగ్రెసివ్ పార్టీ నాయకుడు శ్రీ ఎమ్. ఎ. రామచంద్రరావు శ్రీ సుబ్బారెడ్డి ఆరోగ్యపరిస్థితిని గురించి వేసిన ప్రశ్నకు సమాధానంగా ముఖ్యమంత్రి పై ప్రకటనచేశారు.



1967 సెప్టెంబర్ 14 గురువారం
శ్రీ ప్లవంగనామ సంవత్సర
భాద్రపద శుద్ధ ఏకాదశి
ఏకాదశి రా॥ 8.04 ఉ తరాషాఢ రా॥ 9.35
శేష వర్జ్యం ఉ॥ 7.10 వరకు
వర్జ్యం రా॥ 1.41 నుంచి 3.19 వరకు

1967 సెప్టెంబర్ 15 శుక్రవారం
శ్రీ ప్లవంగనామ సంవత్సర
భాద్రపద శుద్ధ ద్వాదశి
ద్వాదశి: రా॥ 7.52 శ్రవణం: రా॥ 10.07
వర్జ్యం: రా॥ 2.17 నుంచి 3 57 వరకు

ఆంధ్రజ్యోతి
"తమసోమా జ్యోతిర్గమయ"

కృష్ణానదీ జలాలు

కృష్ణానది పరీవాహక ప్రాంతంపై తమకు ఇతర రాష్ట్రాల కంటె ఎక్కువ హక్కు కలదట.

అ దువల్ల నీటి పంపకం విషయమై మాము చేస్తున్న వాదానికి పేచీ రావడానికి వీలు లేదట కేంద్రం సహాయం చేసినా, మానినా ఎగువ కృష్ణా ప్రాజెక్టును మైసూరు తనంతట తాను నిర్మించుకోగలదట.

మైసూరు ముఖ్యమంత్రి శ్రీ నిజలింగప్ప మొన్న గుల్బర్గలో పై విధంగా ప్రకటించారు. ఎగువ కృష్ణా ప్రాజెక్టును మైసూరు ఏ విధంగా నిర్మించుకుంటుందో మనకు తెలియదు. కాని, కృష్ణానది నీటిపై తనకు ఎక్కువ హక్కు కలదని అది చేస్తున్న వాదం మాత్రం వింత గానే వున్నది: హేతు విరుద్ధంగా, నదుల విషయమై ఇంతవరకు అనుసరించబడుతూ వస్తున్న సంప్రదాయాలకు వ్యతిరేకంగా కూడా వున్నది

ఒక నది పరీవాహక ప్రాంతం (క్యాచ్‌మెంట్ ఏరియా) ఏ రాష్ట్రంలో ఎక్కువగా వున్నదనే విషయాన్ని ఆధారం చేసుకుని నీటిని పంపకం చేయడం ఎక్కడా జరిగిడం లేదు. నీటి పంపకానికి అది ఆధార మాత్రం కానేరదు కూడా.

నిజమే కృష్ణానది పరీవాహక ప్రాంతం మైసూరులోనే ఎక్కువ వున్నది. మొత్తం ప్రాంతంలో సగం మైసూరులో వుండగా, ఒక పాల్గవ వంతు మహారాష్ట్రలోను, మరొక పాల్గవ వంతు ఆంధ్రప్రదేశ్‌లోను వున్నది. అయినప్పటికీ, ఈ కారణాన్ని పురస్కరించుకుని తనకు ఆ నదిజలాలలో హెచ్చువాటా-ఇప్పుడు దానికి కేటాయించిన దానికి సుమారు రెట్టింపు-రావాలని మైసూరు కోరడం న్యాయ విహితంగా లేదు

ఉదాహరణకు కావేరీ నదినే తీసుకుందాము. మొత్తం పరీవాహక ప్రదేశంలో నూటికి 60 వంతులు మైసూరులో వుంది; మిగిలిన 40 వంతులు మద్రాసులో వున్నది. అయినప్పటికీ మొత్తం నీటిలో మద్రాసు వినియోగించుకుంటున్నది నూటికి 70 వంతులు.

ఇదేవిధంగా యమునానదిని తీసుకుంటే దాని పరీవాహక ప్రాంతం యావత్తు ఉత్తర ప్రదేశ్, హిమాచల్ ప్రదేశ్‌లలోనే వుండగా మూడింట రెండు వంతుల నీటిని వినియోగించుకుంటున్న రాష్ట్రం హరియానా.

నైలునదీ జలాల వినియోగాన్ని పరిశీలించినప్పటికి ఇదేవిషయం విదితమౌతుంది. ఈజిప్టులో నైలు పరీవాహక ప్రాంతం లేనే లేదు. అయినా, నూటికి 80 వంతుల నీటిని ఈజిప్టు వాడుకుంటున్నది.

దీని బటి పరీవాహక ప్రాంతాన్ని బట్టి కాక ఎక్కడ సద్వినియోగం కావడానికి అధికావకాశం కలదో ఆ ప్రాంతానికి ఎక్కువ నీటిని కేటాయించడం సంప్రదాయమని తేలుతున్నది. అయినప్పుడు, కృష్ణా నదీజలాల విషయంలో ఇందుకు భిన్నంగా ఎందుకు జరగాలి?

తమకు ఏదో అన్యాయం జరిగిందని మైసూరు వాపోవడంలో అర్థంలేదు తృతీయ ప్రణాళికా కాలంలో కొత్తగా ప్రాజెక్టులకు కెటాయించిన 300 శతకోటి ఘనపుటడుగుల (టి ఎమ్. సి) నీటిలో 163 టి. ఎమ్ సి. వరకు మహారాష్ట్రకు పోగా మైసూరుకు 130 టి ఎమ్ సి. నీరు లభించింది. ఆంధ్రప్రదేశ్‌కు దక్కింది 7 టి ఎమ్. సి. మాత్రమే.

నదులలో లభ్యమౌతున్న నీటిని ఎక్కడ ప్రయోజనకరంగా వినియోగించడానికి వీలున్నదో అక్కడనే వినియోగించాలి కాని వివియోగశక్తిని మించి కేటాయించడం అర్థరహితం తుంగభద్ర ప్రాజెక్టు చరిత్రను పరిశీలిస్తే మైసూరు దాని నుంచి పొందవలసిన ప్రయోజనాలను ఇంతవరకు పూర్తిగా పొందనేలేదని అవగతం కాగలదు కాల్వలు తయారై పది సంవత్సరాలైనప్పటికి. ప్రత్యేకంగా తనకు సంబంధించిన ఎడమ కాల్వ క్రింద ఆయకట్టును మైసూరు ఇంతవరకు పూర్తిగా అభివృద్ధి చేసుకోనేలేదు. వంటకాల్వల త్రవ్వకం ఇప్పుడిప్పుడే జరుగుతున్నది. సిద్ధంగా వున్న తుంగభద్ర ప్రాజెక్టునైనా పూర్తిగా వినియోగించుకోని మైసూరు మరొక ప్రాజెక్టు కోసం కృష్ణానదీ జలాలలో హెచ్చు వాటాను కోరడం తగునా? తాను వినియోగించుకోలేని నీటిని మరొక రాష్ట్రం ఎందుకు వినియోగించుకోవాలి. మరొక రాష్ట్రం ఎందుకు బాగుపడాలి అనే దగ్ధతప్ప మరేసబబూ మైసూరు వాదంలో కనబడడం లేదు

విదేశీ సహాయం

ఉప ప్రధాని శ్రీ మురార్జీదేశాయి అమెరికా పర్యటన నిర్దిష్టమైన పథకాలకు సహాయాన్ని కోరే నిమిత్తం కాకపోయినప్పటికి, మొత్తంపై పెక్కు ఇతర సమస్యలతోపాటు ఆర్థిక సహాయంపై కూడా వాషింగ్టన్‌లో ఆయన చర్చలు జరిపారు తాము ప్రెసిడెంట్ జాన్సన్‌తో ఉపయోగకరమైన విధంగా చర్చలు జరిపినట్టు ఆయన ప్రకటించారు.

అమెరికా పర్యటన సందర్భంలో శ్రీ మురార్జీదేశాయి ఒక విషయాన్ని స్పష్టం చేశారు ఇండియా శాశ్వతంగా విదేశాల సహాయంపై ఆధారపడి మనుగడ కొనసాగించాలని భావించడం లేదు. మరొక పది, పన్నెండేళ్ళ పాటు మాత్రమే విదేశ సహాయం ఇండియాకు అవసరమవుతుంది ఆ తర్వాత స్వయంగానే తన ఆర్థికాభివృద్ధి కార్యక్రమాలను ఇండియా నిర్వహించుకో గలుగుతుంది. అందువల్ల, అవిచ్ఛిన్నంగా సహాయాన్ని లభ్యం చేయవలసిందిగా ఆయన విజ్ఞప్తిచేశారు

అభివృద్ధి సమస్యల విషయంలో పెక్కు ఇతర దేశాలకు, ఇండియాకు పోలిక లేదు. దేశ విస్తీర్ణం నానాటికి విపరీతంగా పెరుగుతున్న జనసంఖ్య, అవిద్య, శతాబ్దాల తరబడి పారతంత్ర్యం ఇవన్నీ ఇండియా అభివృద్ధి కృషిని చాలా క్లిష్టం చేస్తున్నాయి. సమస్యల వైపరీత్యాన్ని బట్టి ఎప్పటికైనా పాశ్చాత్య రాజ్యాల ఆర్థిక స్థాయిని చేరుకొనడం సాధ్యమా అని నిరుత్సాహం కలగడం కూడా జరుగుతున్నది.

అభివృద్ధి కృషిని కొత్తగా ప్రారంభించిన ఏ దేశం పూర్తిగా స్వయం సహాయంపై ఆధారపడి కృషిని కొనసాగించలేదు. కాగా, ఇండియా వంటి పెద్ద దేశం, తరతరాలుగా వెనుకబడిన దేశం ఇతరుల సహాయంలేకుండా పురోగమించడం దాదాపు అసాధ్యమే కనుకనే ప్రణాళికాబద్ధమైన మన కృషికి మొదటి నుంచి విదేశాల సహాయాన్ని కోరడం. ఆ సహాయానికి అనుగుణంగా ప్రణాళికలను రూపొందించుకొనడం జరిగింది.

అయితే, ఇతర దేశాల సహాయంపై ఆధారపడడంవల్ల కొన్ని అనర్థాలు కూడా తప్పవని విస్మరించరాదు. ఇతర దేశాలు సహాయం చేస్తున్నదికదా అని ఒక విధమైన అలసభావం మనలో పెరగడం జరిగింది ముఖ్యంగా ఆహార రంగంలో ఈ అలసభావం పెరిగింది. దీనివల్ల స్వయంపోషకత్వ సాధనకు జరగవలసిన కృషిని మనం అశ్రద్ధ చేయడం జరిగింది

అన్య దేశాల దయాదాక్షిణ్యాలపై ఆధారపడడం ఎంత ప్రమాద హేతువో ఇప్పుడిప్పుడే మనం గ్రహిస్తున్నాము. ఆహార రంగంలోను, ఆర్థిక రంగంలోను కూడా స్వయంపోషకం కావడం అన్నిటికంటె ముఖ్యమని గ్రహిస్తున్నాము 1970-71 తర్వాత ఆహార ధాన్యాల దిగుమతులను నిలిపివేయాలని. ఆ తర్వాత మరొక అయిదారేళ్లలో ఆర్థిక సహాయం కూడా అవసరంలేకుండా చేయాలని ఆలోచన జరిగింది.

అయితే, ఈ ఆలోచన సఫలం కావడానికి అభివృద్ధిచెందిన దేశాలుకూడా మనకు తోడ్పడవలసిన అవసరం వున్నది. ఆర్థికాభివృద్ధి కృషిలో ఇండియా ఒక కొత్త ప్రయోగాన్ని చేస్తున్నది. అది రష్యా, చైనాలు అనుసరించిన దానికంటె విభిన్నం, విశిష్టం అయిన మార్గం; ప్రజాస్వామిక పద్ధతిలో జరుగుతున్న వినూత్న ప్రయోగం. ఇది విజయవంతంగా నెరవేరడంపై ప్రపంచంలో ప్రజాస్వామ్య విజయం కూడా ఆధారపడి వుంది. ఒకవంక చైనా కొత్తగా స్వతంత్రమైన చిన్నచిన్న ఆఫ్రో - ఆసియన్ రాజ్యాలను తన సిద్ధాంతంవైపు ఆకర్షించడానికి ప్రయత్నాలు చేస్తున్న సమయంలో ఇండియా ప్రయోగం విజయం కావడం అవసరం దానికి అభివృద్ధి చెందిన పాశ్చాత్య ప్రజాస్వామిక రాజ్యాలు తోడ్పడడం వాటి రాజనీతిజ్ఞతకు గీటురాయి కాగలదు

భూమిశిస్తు వ్యవస్థ : ప్రభుత్వం అపకతవకలు

శ్రీ
పి. వి.
రామయ్యారావు

ప్రభుత్వం ఏ నేరం చేసినా సహించవచ్చు గాని ప్రజలను నిర్వీర్యులుగా, జీవచ్ఛవాలుగా తాము మనగలిగే వృత్తిపైనే విముఖత్వం కలిగేటట్టు చేసే చర్యలను, శాసనాలను అవలంబిస్తే క్షమించడం కూడా ఒక నేరమే

భారత దేశం అనాదిగా వ్యావసాయక దేశం రైతే మొదటి నుంచి భారతదేశపు వెన్నెముక. ఇతరమైన వ్యాపార రంగాలన్నీ అంగాలు మాత్రమే. కాని, మనదేశపు దౌర్భాగ్యమే మోగాని మన ప్రజా ప్రతినిధులలో చాలా మంది రైతు కుటుంబాలనుంచి వచ్చినవారైనప్పటికి శాసన సభలలోనికి అడుగుపెట్టేసరికి రైతుల సమస్యలను, వారి కడగండ్లనే పెక్కుమంది విస్మరిస్తున్నారు వారి సమస్యలను గురించి చర్చించేటంత ఆలోచించేటంత తీరిక లేనట్టు చాలా మంది ప్రవర్తిస్తున్నారు కనీసం అక్షరంలేని రైతులు ప్రత్యక్షంగా అనుభవించవలసిన సమస్యలను గురించి ప్రభుత్వం శాసనం చేయదలచినప్పుడైనా రైతులకు ఆ శాసనంవల్ల కలిగే లాభనష్టాలను గురించి విడు కూలంకషంగా చర్చించి ఆలోచించకపోవడం చాలా శోచనీయం ప్రభుత్వానికి అంతగా తాపత్రయపడకపోవడం మరింత శోచనీయం. నేడు ప్రభుత్వం అనాలోచిత అవకతవక సిద్ధాంత రాద్ధాంతాలలో రైతులను అతి క్లిష్ట పరిస్థితిలో పారికించింది

మనదేశ పరిస్థితులను, వివిధ భూభాగాలను, వాటి వాతావరణ పరిస్థితులను, వనరులను, ప్రజల అభిరుచులను, అలవాట్లను అన్నిటినీ దేశానికి ప్రజలకు గల ఆర్థిక స్థోమతులను బట్టి సిద్ధాంతాలను అమలుపరిచే శాసనాలు చేసినా వాటి కొక రూపం విధాన అమలుకు కొంతఆస్కారం పురోభివృద్ధికి వున్నదులు వుంటాయి కాని పురోభివృద్ధి పేరుతో గత 20 సంవత్సరాలుగా జరిగిన తిరోగతిని ప్రభుత్వం కన్నులార కాంచుతూ వాటి దుష్ఫలితాలను భరిస్తూ అనుభవిస్తూ ఇంకా అదే ధోరణిలో ప్రవర్తించడం చాలా ఎదారకరమైన విషయం

మొదటినుంచి మన ప్రభుత్వం చేసిన పొరపాటేమిటంటే అమెరికా, రష్యా చైనా జపాన్, జర్మనీ మొదలైన దేశాలు అభివృద్ధి సాధించాయి కదా! మనం కూడా వీటి పద్ధతి శాసనాలు, కార్యక్రమాలను అమలుపరిస్తే సత్వరాభివృద్ధిని సాధిస్తామని భావించాయి భిన్న పరిస్థితులు పరస్పర వ్యతిరేక ప్రవృత్తులుగల దేశాల సిద్ధాంత కార్యక్రమాలను ఎదర్శంగా తీసుకుని పరస్పర విరుద్ధ, విభిన్న సిద్ధాంత కార్యక్రమాలను ఎద్దులను ఒకేకాడి మీద దేశంలో ప్రజలకు నిట్టనిత్యాభివృద్ధిని సాధించాలని గ్రహించింది చివరకు కలగూరగంపగా తయారైంది, అటికి సర్దాటికి కాకుండా తయారైంది మనవాడు అదర్శంగా తీసుకొన్న దేశాలు ఆయాదేశాల పరిస్థితులకు అనుగుణమైన కార్యక్రమాలరీత్యా అభివృద్ధి సాధించాయేగాని కలగూరగంప సిద్ధాంతాలతో, కార్యక్రమాలతో అభివృద్ధి సాధించలేదని ఇప్పటికైనా ప్రభుత్వం గుర్తించడం అవసరం.

"అప్పుచేసి పప్పుకూడు"

నేడు మన ప్రభుత్వం కిష్టి పరిస్థితులో ఉంది. అదే ఆర్థిక మాంద్యం ప్రణాళికల పేరిట కోట్లాదిగా కోట్ల రూపాయలు దొరికిన ప్రతి దేశం నుంచి తెచ్చి అభివృద్ధి అంటూ ప్రణాళికలంటూ పెట్టించిన తదుపరి పరిస్థితి ఈ ఆర్థిక మాంద్యం అనే విషయం ప్రతి పౌరుడు జ్ఞప్తికి తెచ్చుకోవలసిందిగా కోరుతున్నాను. ఈ కోటాను కోట్ల రూపాయలు ఎంత వరకు సద్వినియోగపడ్డాయి ఈ ఆర్థిక మాంద్యానికి కారణాలేమిటి? చేసిన పొరపాటును ప్రభుత్వం ఇప్పుడైనా సరిదిదుకోవాలని యోచిస్తున్నదా?— లేదు! దేశానికి వెన్నెముక అని చెప్పబడే వ్యవసాయ రంగంలో నేటి రైతు పరిస్థితి అస్తవ్యస్తంగా అస్తిమితంగా, ప్రమాద భరితంగావుంది వ్యవసాయ రంగంలో కూడా రాజకీయాలు కాంతవిస్తున్నాయి భూసంస్కరణలని భూముల కనిష్ట పరిమితులని గరిష్ట పరిమితులని. సహకార వ్యవసాయ అనికితమైన ప్రభుత్వ విధానాలతో వివాదాలతో విసుగెత్తిన రైతాంగానికి రాను రాను వ్యవసాయ వృత్తిపైనే విముఖత్వం కలుగుతోందని చెప్పవచ్చు)

గ్రామాలు చాలావరకు విద్యుత్తీకరం చేయబడ్డాయి. గ్రామీణ రైతు ఆర్థిక వ్యవస్థ దెబ్బతిన్నది. ముఖ్యంగా తెలంగాణా ప్రాంతంలో కేవలం వ్యవసాయం మీదనే బతికి బాగుపడేవారు లేదనే నిద్దాంతం ప్రతి రైతు నోట వినబడే విషయమే! ఒక్క వ్యవసాయాన్నే నమ్ముకున్నందు వల్ల మిగిలే కష్ట నష్టాలేనని ప్రతి రైతు విశ్వసించే పరిస్థితి లేర్పడినాయి అందువల్ల గ్రామాలలో అప్పు తీసుకొని ఏదో ఒక విధమైన వ్యాపారమో కిరాణాకో చేసుకొని అరికొరివృద్ధిని పొందాలని చూస్తున్నారేగాని అ డబ్బునే తెచ్చి వ్యవసాయం మీద పెట్టి అభివృద్ధిపరిచాలనే ఉత్సాహం అతి అరుదుచే ఏ కోశానా కనిపించడం లేదు. కారణం? వ్యవసాయంలో వచ్చేరాబడి అనిశ్చితం దీనికితోడు భూసమస్యపై ప్రభుత్వం అనుసరించే అవకతవక కార్యక్రమాలు వీటితో రైతులు ముమ్మరం వ్యవసాయమే ఏకైక వృత్తిగా నమ్మి జీవించడం సాధ్యమా? — కాదా? అనేసంశయంలోనే సతమతమౌతున్నారు వ్యవసాయంలో పెట్టిన రాబడి అనిశ్చితం అది అనేక అంశాలమీద ఆధారపడి ఉంటుంది మన దేశపు రైతులు చాలా పరుసటి వర్షమీ అనిశ్చితమైనవి వాతావరణ పరిస్థితిమీద ఆధారపడి వ్యవసాయం సాగిస్తున్నారు. మన కంటే రైతులు ఋతు ఎవనాలతో జూదం ఆడుతున్నారన్నమాట జూదం అనడంలో ఎంతో తేలుస్తుంది దానికి విరాబడి ఎంతవిశ్వ తమో?

వ్యవసాయపు రాబడి ఈ కింది వాటిపై ఆధారపడి వుంటుంది

1 భూసారం
2 ఎకాలంలో వర్షాలు కురవడం
3 ఋతువవారీ వాతావరణ పరిస్థితులు
4 రైతు ఆర్థిక పరిస్థితి
5 వ్యవసాయకంగా అతనికివున్న అనుభవజ్ఞానాలు
6 పనివారల సామర్థ్యం

దేశీయ ఎరువులు రసాయనిక ఎరువులు అందించే అవకాశాలు — వాటిని వినియోగించే విధానం
8 పైరుకు వచ్చే రోగాలను నివారించగలిగిన
9 ఆ గ్రామానికి వున్న రాతిపోకలపొకర్యాలు.
10 మార్కెటింగ్ సౌకర్యాలు
11 రైతు తాను పండించిన పంటకు తగు ధర వచ్చేవరకు నిల్వఉంచ ల అవకాశాలు

ఇన్ని ఎచయాలు అమలాలంగా వుంచేనేగాని రైతుకు రాబడి పరిగారదు శాసనాలు చేసేటప్పుడు ఈ విషయాలన్నింటిని దృష్టిలో ఉంచుకొని శాసనం చేసే పరిస్థితిలో లేనట్టు కనిపిస్తుంది మన ప్రభుత్వ వైఖరి

ఇదే వైఖరితో లెగడ ఒక భూమిశిస్తు శాసనాన్ని (1962) అమలు జరిపి మన ప్రభుత్వం రైతులవద్దనుంచి గత నాలుగైదేండ్లలో సుమారు 25 కోట్ల రూపాయలవరకు అన్యాయంగా వసూలు చేసింది ఆ శాసనం న్యాయసూత్రాలకు అనుగుణమైన పద్ధతిలో తయారు చేయబడిందికాదు కనుక చెల్లనేరదని నమ్మింకోరు వారు తీర్పు చెప్పారు అంతేకాక లెగడ వసూలు చేసిన మొత్తాన్ని రైతులు తదుపరి కట్టవలసిన శిస్తులలో ముందరా చూసుకొనవలసినదిగా ప్రభుత్వాన్ని ఆదేశించింది ఇది మన ప్రభుత్వానికి జటిల సమస్యగా తయారైంది. అవకతవక ప్రణాళికలతో, అర్థంలేని కార్యక్రమాలతో సృష్టించుకొన్న ఆర్థిక మాంద్యంతోనే సతమతమౌతున్న ప్రభుత్వం అన్యాయార్జిత విత్తాన్ని ఏ విధంగా దక్కించుకోవాలో అనేది ముఖ్యంగా యోచిస్తున్నట్టు కాని రైతుల సాధక బాధకాలను వారి కష్ట నష్టాలను యోచించే ఉద్దేశం, ఓపిక ప్రభుత్వానికి లేకుండా పోయాయి దాని పరిణామమే ప్రభుత్వం ప్రస్తుతం అమలు జరపాలని ఉవ్విళ్ళూరుతున్న భూమి శిస్తు శాసనం:

దీనితో రైత్వారీవర్గంలో విపరీతమైన ఆందోళన పయలు దేరింది ఇది అదనపు గా చేసుకొని కొందరు నాయకులు పూర్తిగా భూమిశిస్తునే రద్దు చేయాలని ఆందోళన లేవదీస్తున్నారు, దేశ పురోభివృద్ధిని కాంక్షించే ప్రతి ప్రభుత్వం ఎక్కువ అప్పులు తీసుకోవలసి వుంటుంది. వాటిని గురించి వివిధ రకములైన ఎన్నుడు పెంచడంకూడాతప్పనిసరి అవుతుంది కాని, పన్నులు వేసేముందు వేసిన పన్నులు పెంచేముందు వాటి సమంజస త్వాన్ని యోచించాలి అ పన్ను లభారం అధికంగా ఉండరాదు. అది వారివారి ఆర్థికస్థోమతలకు అనుగుణంగా సమానస్థాయిలో ఉండాలి అంతే కాని, ప్రభుత్వానికి డబ్బు అవసరం: పన్నుల భారాన్ని ప్రజల కష్టసుఖాలను ఆలోచించి పరిస్థితులను కూలంకషంగా పర్యాలించి నాయమైన విధానాన్ని ప్రవేశపెట్టేటంత కాలహరణాన్ని ప్రభుత్వం వహించే ఎస్థితిలో లేదు డబ్బు అవసరం మన శాసనసభలో మెజారిటి వున్నది కనుక ఏదోఒక విధంగా శాసనాన్ని చేసి పన్నులు వసూలు చేయాలనుకోవడం ప్రజా ప్రభుత్వమని చెప్పుకొనే ప్రభుత్వం చేయదగినపని కాదు.

ప్రస్తుతం ఆ విధంగా అమలు చేయగలిగినా దాని ఎదురి పరిణామాన్ని ప్రభుత్వం తప్పనిసరిగా అనుభవించవలసి వస్తుంది. అప్పుడు విచారించినా ఫలితం ఉండదు

ప్రభుత్వం ఏ శాసనం ప్రవేశపెట్టినా అది ప్రజలకు ఉపయోగంగానూ, ప్రజలకు ఉత్సాహాన్ని కలిగించక పోయినా కనీసం నిర్వీర్యులుగానూ, నిరాశా ఎరుకులుగాను తయారు చేయకుండా ఉండాలి. అలాగాని ప్రభుత్వాని భూమిశిస్తునే రద్దు చేయమనడం కూడా సమంజసం కాదు మన ప్రస్తుత పరిస్థితులలో రైతుల మీద ఏవిధమైన పన్నులను విధించకుండా వారి మంచి ఏదో ఒక రూపంలో పన్నులను వసూలు చేయకుండా ఖాళీ ఖజానాతో ఏ ప్రభుత్వం పరిపాలన సాగించలేదు. పట్టణాలలోను పేర్లలోను మార్పు ఉండవచ్చు మొత్తం మీద ఏదో ఒకవిధంగా రైతులు పన్నుకట్టకతప్పదనేది సత్యం. అవిధంగా ఏ ప్రభుత్వం హామీ ఇచ్చినా, ఏ ప్రతిపక్షం హామీ ఇచ్చినా అది కేవలం బూటకం. నీటిమీద వ్రాతలు మాత్రమే, ఇతర వృత్తులందారి వలెనే ప్రతిరైతు ఇంటో ఇంటో పన్ను ఏదో ఒకరూపంలో ప్రభుత్వానికి చెల్లించవలసే వుంటుంది, అలా చెల్లించకూడ రైతులను పన్నులను వసూలు చేయకుండా

బిహారు రాజకీయాలలో కొత్త పరిణామం

నూతన మంత్రివర్గం ఏర్పాటుకు శ్రీ మండల్ చేసిన విజ్ఞప్తి గవర్నరు త్రోసివేత

పాట్నా, సెప్టెంబర్ 12 — రాష్ట్రంలో కొత్త మంత్రివర్గం ఏర్పాటుకు అనుమతించాలని కోరుతూ కాంగ్రెసుకోసర్ మిశ్రమవిషయం నాయకుడు శ్రీ బి. పి. మండల్ చేసిన విజ్ఞప్తిని బీహార్ గవర్నరు శ్రీ అనంతశయనం అయ్యంగార్ నేడు త్రోసివేశారు.

రాజ్యాంగ నిబంధనలదృష్ట్యా అభ్యర్థన అనర్హత ఇచ్చిన అభిప్రాయం దృష్ట్యా రాష్ట్రంలో కొత్త మంత్రివర్గం ఏర్పాటుకు చేసిన విజ్ఞప్తిని అనుమతించడం సులభంకాదని తాను భావించినట్లు గవర్నరు మండల్‌కు లేఖలో తెలియజేశారు.

అధికారంలోవున్న యునైటెడ్ ప్రంట్ నుంచి కొందరు లెజిస్లేటర్లు పైదొంగిన వలితంగా 15 రోజుల నుంచి ఏర్పడిన రాజకీయ పరిణామంపై గవర్నరు తన అభిప్రాయాన్ని నిర్దిష్టంగా తెలియజేయడం ఇదే మొదటి సారి

కాంగ్రెసు లెజిస్లేచర్ పార్టీ కార్యవర్గం సమావేశం

రాష్ట్రంలోని కాంగ్రెసు రాజకీయ పరిణామాలను దృష్టిలోపెట్టుకొని కాంగ్రెసు లెజిస్లేచర్ పార్టీ కార్యవర్గం రేపు సమావేశమౌతున్నది. పార్టీ సర్వసభ్య సమావేశం తరువాత ఒక రోజున సమావేశమౌతుంది.

కాసనసభ్యుడు శ్రీ జగదేవ్‌ప్రసాద్ కన్వీనరుగా నలుగురు ఒక ప్రత్యేక వర్గంగా ఏర్పడడానికి తాము గైకొన్న నిర్ణయాన్ని గోషిత్‌దళ్ సభ్యులు నేడు స్పీకరుకు తెలియజేశారు.

హిందీ అభివృద్ధి, ప్రచార కార్యక్రమాల సమన్వయానికి కృషి

ప్రధాని ఇందిర అధ్యక్షతన కేంద్ర కమిటీ ఏర్పాటు

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 12— ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి అధ్యక్షతన కేంద్ర హిందీ కమిటీని ఏర్పాటుచేయడానికి కేంద్రప్రభుత్వం నిర్ణయించింది.

ఉపప్రధాని శ్రీ మురార్జీ దేశాయ్, హోంశాఖ మంత్రి శ్రీ చవాన్, విద్యా మంత్రి డాక్టర్ త్రిగుణసేన్, సమాచార మంత్రి శ్రీ కె. కె. షా, న్యాయశాఖ మంత్రి శ్రీ పి. శివశంకర్, పార్లమెంటు సభ్యులు శ్రీ గంగాశరణ్, శ్రీ సుబ్రహ్మణ్యం, పార్లమెంటు సభ్యులు శ్రీయుతులు పేతాగోవింద్ దాస్, ప్రకాశ్ వీర్‌శాస్త్రి, ఉమాశంకర్ దీక్షిత్, నాథ్‌పాయి ప్రభృతులు ఈ కమిటీలో సభ్యులు.

కేంద్రప్రభుత్వానికి హిందీ విషయాల సలహాదారు శ్రీ ఎర్.డి. నిస్సాదిబాకర్ సభ్యకార్యదర్శిగా వ్యవహరిస్తారు.

కేంద్రప్రభుత్వంలో వివిధ మంత్రిత్వశాఖలు నిర్వహించే హిందీ భాష అభివృద్ధి, ప్రచారాలకు సంబంధించిన కార్యక్రమాలను సమన్వయం చేయడానికి ఈ కమిటీని ఏర్పాటుచేయడం జరిగింది.

కమిటీ కేంద్ర కార్యాలయం న్యూఢిల్లీలో వుంటుంది.

కోనసీమలో మత్స్య పరిశ్రమ

మంత్రి రామస్వామి ప్రకటనపై శాసనసభలో విమర్శలు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, సెప్టెంబర్ 12— కోనసీమలో మత్స్య పరిశ్రమాభివృద్ధికి ఉద్దేశించిన బృహత్ ప్రణాళిక నిలిచేస్తున్న తీరుపై మత్స్యశాఖ మంత్రి శ్రీ కోట రామస్వామి చేసిన ప్రకటనపై నేడు శాసన సభలో వాగ్వివాదం జరిగింది.

ఈ పథకం విజయవంతంగా నడిచేస్తున్నదని, గతంలో కాకినాడ ఆదాయం రెండు వంతులైతే ఇప్పుడు వారి ఆదాయం రు. 500 అయినదని మంత్రి శ్రీ కోట రామస్వామి అన్నారు

ఈ అంకెలు అంతనాలు ప్రభుత్వం ఎలా సేకరించింది. ఈ ప్రకటన అంతా విజయమేనా అని ఇండిపెండెంట్ సభ్యుడు శ్రీ పి. వి. కె రావు ప్రశ్నించారు

మార్క్సిస్టు కమ్యూనిస్టు పార్టీ నాయకుడు శ్రీ టి నాగిరెడ్డి మాట్లాడుతూ రేపటి పట్టణానికి ఉపయోగించే నావలలో సగం పైగా నిలి చేయడం లేదని అందువల్ల మత్స్య పరిశ్రమాభివృద్ధి ఎత్తుకం విఫలమైనట్టేనని విమర్శించారు వాస్తవానికి ఎన్ని బోట్లు నడుపుతున్నారో మంత్రి తెలుపగలరా అని శ్రీ నాగిరెడ్డి ప్రశ్నించారు ఇందుకు సంబంధించిన సమాధానం మంత్రి వద్దలేదు. దీనితో శ్రీ నాగిరెడ్డి తమ తీవ్ర విరసనను తెలిపారు తర్వాత, పూర్తి సమాధానం ఇవ్వవలసిందిగా మంత్రిని స్పీకర్ ఆదేశించారు

అంతకు ముందు ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి ఇండిపెండెంట్ సభ్యుడు శ్రీ పి. వి. కె రావుల మధ్య కొద్దిసేపు వాగ్వివాదం జరిగింది

శ్రీ పి వి కె రావు చొక్కాబట్టు హాస్యానికి పాల్పడుతున్నారని ముఖ్యమంత్రి వ్యాఖ్యానించారు. ఈ వ్యాఖ్యానాన్ని ఉప రావుకు స్పీకర్ హితవు చెప్పారు.

అదనపు భూమి శిస్తు బిల్లులో రైతులకు కొన్ని సదుపాయాలు

కొత్తగా మినహాయింపుల విషయమై ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి పరిశీలన

ధాన్య సేకరణలో లెవీ పద్ధతికి కాంగ్రెసు సభ్యుల ప్రాతిపదికత్వం

హైదరాబాద్, సెప్టెంబర్ 12—

అదనపు భూమి శిస్తు బిల్లు కింద అదనపు మినహాయింపులు యిచ్చే విషయం ముఖ్యమంత్రి శ్రీ కె బ్రహ్మానందరెడ్డి పరిశీలిస్తున్నట్టు నేడు తెలియవచ్చింది.

లెజిస్లేటివ్ కాంగ్రెసు పార్టీ నేడు అదనపు భూమిశిస్తు బిల్లుపై అసమ్మతిగా చర్చ జరిపింది

1962 వత్సరంలో విధించిన శిస్తుకు మించి ఎట్టి పరిస్థితిలోను అదనపు భారం వుండదని ముఖ్యమంత్రి హామీ యిచ్చినట్టు తెలుస్తున్నది.

రైతులపై కూడా 1962 లో కంటె హెచ్చు శిస్తు వుండదని ముఖ్యమంత్రి వివరించారని తెలుస్తున్నది.

అదనపు భూమిశిస్తు బిల్లుపైన, ధాన్య సేకరణ విధానంపై పార్టీ సమావేశంలో చర్చ జరిగింది.

కాంగ్రెసు శాసనసభాపార్టీ నిన్న సాయంత్రం ఇక్కడ సమావేశమై ప్రొక్యూర్‌మెంటు విధానాన్ని గురించి సుదీర్ఘ చర్చలు జరిపింది.

ధాన్యం ప్రొక్యూర్ చెయ్యడం రైతుల వద్ద నుంచి జరగాలా లేక మిల్లర్లవద్ద జరగాలా లేక వ్యాపారస్థుల్లో అనే విషయాలను గురించి అనంతా రైతుప్రతినిధులు పార్టీ ప్రతినిధి ఒకరు చెప్పారు

సెలెక్టు కమిటీ ఆమోదించిన అనంతరం శుక్రవారం చర్చించిన భూమిశిస్తు బిల్లు కూడా ఈ సమావేశంలో చర్చించబడింది ఏటి వనరులు సువ్యవస్థగా లేని భూములను మెట్టభూములుగా పరిగణించడానికి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంపట్ల ఈ సమావేశం హర్షం వెలిబుచ్చింది. ఈ నిర్ణయం ఫలితంగా రాయలసీమ, తెలంగాణా ప్రాంతాలలో బాగుల్కోండ సాగులో కి శేషిస్తున్న 1.3 లక్షల ఎకరాలకు లాభం చేకూరగలదని భావించబడుతున్నది.

ధాన్య సేకరణ విధానంపై విమర్శ

లెవీ పద్ధతిని అనేకమంది సభ్యులు విమర్శించారు. లెవీ పద్ధతికి స్వస్తి చెప్పకపోయిన పక్షంలో ప్రభుత్వం నష్టపోగలదని శ్రీ పోతుల గున్నయ్య హెచ్చరించినట్టు తెలియవచ్చింది.

ఈ విధానం గురించి శ్రీ పి. వి. రాజు వివరించారు. లెవీ పద్ధతివలన అనేక ప్రయోజనాలు వుండగలవని ఆయన అన్నారు.

సహోద్యోగవర్గం నాయకులవిమర్శ

అదనపు భూమిశిస్తు విధింపు ప్రతిపాదనను సహోద్యోగవర్గం నాయకులు శ్రీ కె. వెంగళరావు శ్రీప్రకాశ కోటయ్య తీవ్రంగా విమర్శించినట్టు తెలియవచ్చింది.

నాగార్జునసాగర్‌కు ఋణం మంజూరు

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 14— ప్రస్తుత సంవత్సర కాలానికి నాగార్జునసాగర్ ప్రాజెక్టు నిర్మాణ వ్యయం భరించడానికి వీలుగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి కేంద్ర నిధి పాలుదలం, విద్యుచ్ఛక్తి మంత్రిత్వశాఖ కోటి రూపాయల ఋణాన్ని మంజూరు చేసింది

నాగార్జునసాగర్ ప్రాజెక్టు మొత్తం ఆంధ్రప్రదేశ్‌కు 1955-56 సంవత్సరం నుంచి ఇంతవరకు మొత్తం రు. 133, 1 640 399 లు మేరకు ఋణం మంజూరు చేయడం జరిగింది

చెకోస్లవాకియా కొత్త రాయబారి

రాష్ట్రపతికి అధికార నియామక పత్రాల సమర్పణ

న్యూఢిల్లీ, సెప్టెంబరు 13—చెకోస్లవాకియా నూతన రాయబారి నిదద్దు ద్యోర్కా నేటి ఉదయం రాష్ట్రపతికి తమ అధికార నియామక పత్రాలను అందించారు

రాష్ట్రపతి డాక్టర్ జాకీర్ హుస్సేన్ చెక్ రాయబారిని ఆహ్వానిస్తూ ఉభయ దేశాలమధ్య సంబంధాలు స్నేహంగా సుహృద్భావ పూరితంగా నిష్పక్షపాతంగా ఉన్నాయన్నారు

చెకోస్లవాకియా-ఇండియాల మధ్య గత సన్నెంపు సంవత్సరాలలో వాణిజ్యం పెరిగిందని, ఆర్థిక సంబంధాలు దృఢమైనాయని రాష్ట్రపతి అన్నారు

తొలుత తమ నియామక పత్రాలను అందచేస్తూ చెకోస్లవాకియా చెక్ ఆర్థికశాఖ చెక్ ప్రభుత్వం కు భా కాంక్షలను అందచేశారు. ఆర్థిక, వాణిజ్య, సాంకేతిక రంగాలలో తమ దేశం నెరపుతున్న సహకారాన్ని వివరించారు

సంహరించుకోవాలని శ్రీ పి వి కె రావు పట్టు పట్టారు శ్రీ రావు కోర్కెను ముఖ్యమంత్రి అలక్ష్యంచేశారు ఆనాడ రహస్యమైన ఆరోపణలు చేయవద్దని శ్రీ పి. వి. కె రావుకు స్పీకర్ హితవు చెప్పారు.

విద్యాశాఖ మంత్రికి స్పీకర్ సలహా

ఓర్మితో వ్యవహరించాలని

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, సెప్టెంబర్ 12— స్పీకర్ శ్రీ పి. వి. నర్సారెడ్డి నేడు రాష్ట్ర విద్యాశాఖామంత్రి శ్రీ టి. వి. రామారావుకు ఉద్రేక పడవద్దని సలహా విచ్చారు.

శాసనసభలో కాంగ్రెసు పక్షనాయకుడు శ్రీ టి. వి. రామారావు ప్రతిపాదనను ప్రభుత్వం తిరస్కరించవలసి వస్తుందని అన్నారు. అట్టి ప్రకటన అనవసరమని నిర్ణయించిందని ఇందుకు కారణం వ్రాతలు, పత్రికల విమర్శలు కారణమని అన్నారు. ఈ సర్కులరు 50 వేల రూపాయల వ్యయం అయ్యింది.

ప్రస్తుతం బోర్డు సభ్యులైన డాక్టర్ టి. వి ఎస్ జలపతిరావు మాట్లాడుతూ బోర్డు ఎట్టి నిర్ణయం చేయలేదని అది ఒక ఎతిపాదన మాత్రమేనని దానికి ముందుగా బహిరంగ ప్రచారం జరిగిందని అన్నారు.

ఇతర పార్టీలతో సంక్రమ ప్రభుత్వం స్థాపించే సమస్య

కాంగ్రెసుకు సలహా ఇవ్వవలసినది కార్యవర్గమేనని ప్రధాని వివరణ

లూధియానా, సెప్టెంబర్ 13 — ఏ రాష్ట్రంలో కాని ఒక పార్టీ లేదా పార్టీలతో కలిసి కాంగ్రెసు మిశ్రమ ప్రభుత్వాలు స్థాపించవచ్చునా లేదా అన్న విషయమై పరిశీలించి, నిర్ణయించవలసింది కాంగ్రెసు కార్యవర్గమేనని ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి విన్న పత్రికలవారితో చెప్పారు.

పంజాబ్‌లో కాంగ్రెసు అకాలీ మిశ్రమ ప్రభుత్వం ఏర్పాటు అవకాశాలను గురించి ప్రస్తావించగా, దానిని గురించి ఇంతవరకు తనతో ఎవ్వరూ సంప్రదించలేదని శ్రీమతి గాంధి సమాధానమిచ్చారు.

భాషా సమస్యను గురించిన ప్రశ్నలకు కూడా ప్రధాని సమాధానమిచ్చారు. శ్రీ దాస్తా రాజీనామా భాషా సమస్యను మరింత క్లిష్టం చేసిందా అని ప్రశ్నించగా, కొంచెం గందరగోళ పరిస్థితిని దాస్తా రాజీనామా సృష్టించింది. అయితే భాషాసమస్య మరింత క్లిష్టంగా తయారైనట్లు నేను భావించడం లేదు" అని శ్రీమతిగాంధి సమాధానమిచ్చారు.

బీహారు మాజీ మంత్రులపై వచ్చిన ఆరోపణల దర్యాప్తు

శ్రీ వెంకటరామ అయ్యర్‌ను నియమించడానికి మంత్రివర్గం నిర్ణయం

పాట్నా, సెప్టెంబర్ 13 — బీహారు మంత్రివర్గం నిన్న సమావేశమై మాజీ మంత్రులు, స్టేట్ మంత్రులపై వచ్చిన అవినీతి ఆరోపణలను గురించి చర్చించింది. ఈ ఆరోపణలను గురించి దర్యాప్తు జరపడానికి సుప్రీంకోర్టు రిటైర్డు జడ్జి శ్రీ వెంకటరామ అయ్యర్‌ను నియమించాలని కూడా నిర్ణయించినట్టు అధికార పూర్వకంగా తెలియవచ్చింది.

దర్యాప్తుకు నియమించవలసిన విషయాలను గురించి మంత్రివర్గ ఉపసంఘం వెలిబుచ్చిన అభిప్రాయాలను కూడా ఈ సమావేశం పరిశీలించింది. ఈ విషయాలన్నిటికి తుదిరూపం ఇచ్చే బాధ్యత మంత్రి శ్రీ ఖలీల్ అహమ్మద్‌కు అప్పగించబడింది.

రాజస్థాన్‌లో వరదల బీభత్సం

భరత్‌పూర్ జిల్లాలో 1900 గ్రామాలు జలమయం

భరత్‌పూర్, సెప్టెంబర్ 13 — రాజస్థాన్‌కు తూర్పు మార్గమున భరత్‌పూర్ జిల్లాలో వరదలవల్ల అనేక గ్రామాలు నీటిమునిగి పంటలకు తీవ్రనష్టం సంభవించింది అగ్రా, మథుర జిల్లాలలోని కొన్ని తాలూకాలనుంచి భరత్‌పూర్‌కు సందేశాలు తెగిపోయాయి

ఈ జిల్లాలో సుమారు 1900 గ్రామాలలో దాదాపు సగం వరద నీటిముంచిగిపోయాయి అయిదు లక్షమంది నిర్వాసితులయ్యారు

అన్నింటికంటే బాగా దెబ్బతిన్న తాలూకాలు భరత్‌పూర్, డీగ్, కామా డోల్‌పూర్, రూప్‌దాస్‌లు.

దాదాపు నాలుగు లక్షల ఎకరాల భూమి నీటిముంచిగిపోయింది 12,000 ఇండ్లు ధ్వంసమయ్యాయి

వరదలో చిక్కుకొన్న గ్రామాలనుంచి అధిక సంఖ్యాకులను సురక్షిత ప్రాంతాలకు తరలించారు

పెక్కు రోడ్లకు గండు పడ్డాయి. ఆగ్రాకు వెళ్ళే జాతీయ రహదారి కూడా నీటిముంచి పెక్కుచోట్ల 10 గజాలపడింది మథుర రోడ్డు కూడా చాలా భాగం వరదలో మునిగివుంది

అభివృద్ధి కార్యక్రమాలను కేంద్ర ప్రభుత్వం కుంటువడుతున్నదని పార్లమెంటు సభ్యుడు శ్రీ అర్జున్ అరోరా 12 వ తేదీన లోకసభలో చెప్పారు.

తిరుపతి దేవస్థానం అధికారుల విదేశ యాత్ర

ప్రతిపాదనకు ప్రభుత్వం తిరస్కృతి

హైదరాబాద్, సెప్టెంబర్ 12— బాలికలలో పరిపాలనా నిర్వహణ ఏర్పాటును పరిశీలించడానికి తిరుమల-తిరుపతి దేవస్థానం చైర్మన్, ఇద్దరు అధికారులను పంపాలని ప్రతిపాదనను అనేక ప్రతిపక్ష సభ్యులు నేడు అసెంబ్లీలో ప్రస్తావించారు

దాదాపు ఎని మంది సభ్యులు పరుషంగా అడిగిన ప్రశ్నలకు మంత్రి శ్రీ ఆర్. రామలింగారాజు సమాధానం చెబుతూ బోర్డు ప్రతిపాదనను ప్రభుత్వం తోసివేసిన దని, అట్టి ప్రకటన అనవసరమని నిర్ణయించిందని ఇందుకు కారణం వ్రాతలు, పత్రికల విమర్శలు కారణమని అన్నారు. ఈ సర్కులరుకు 50 వేల రూపాయల వ్యయం అయ్యింది.

ప్రస్తుత బోర్డు సభ్యులైన డాక్టర్ టి. వి ఎస్ జలపతిరావు మాట్లాడుతూ బోర్డు ఎట్టి నిర్ణయం చేయలేదని అది ఒక ఎతిపాదన మాత్రమేనని దానికి ముందుగా బహిరంగ ప్రచారం జరిగిందని అన్నారు.

ఇతర పార్టీలతో సంక్రమ ప్రభుత్వం స్థాపించే సమస్య

కాంగ్రెసుకు సలహా ఇవ్వవలసినది కార్యవర్గమేనని ప్రధాని వివరణ

లూధియానా, సెప్టెంబర్ 13 — ఏ రాష్ట్రంలో కాని ఒక పార్టీ లేదా పార్టీలతో కలిసి కాంగ్రెసు మిశ్రమ ప్రభుత్వాలు స్థాపించవచ్చునా లేదా అన్న విషయమై పరిశీలించి, నిర్ణయించవలసింది కాంగ్రెసు కార్యవర్గమేనని ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి విన్న పత్రికలవారితో చెప్పారు.

పంజాబ్‌లో కాంగ్రెసు అకాలీ మిశ్రమ ప్రభుత్వం ఏర్పాటు అవకాశాలను గురించి ప్రస్తావించగా, దానిని గురించి ఇంతవరకు తనతో ఎవ్వరూ సంప్రదించలేదని శ్రీమతి గాంధి సమాధానమిచ్చారు.

భాషా సమస్యను గురించిన ప్రశ్నలకు కూడా ప్రధాని సమాధానమిచ్చారు. శ్రీ దాస్తా రాజీనామా భాషా సమస్యను మరింత క్లిష్టం చేసిందా అని ప్రశ్నించగా, కొంచెం గందరగోళ పరిస్థితిని దాస్తా రాజీనామా సృష్టించింది. అయితే భాషాసమస్య మరింత క్లిష్టంగా తయారైనట్లు నేను భావించడం లేదు" అని శ్రీమతిగాంధి సమాధానమిచ్చారు.

వేతన నిర్ణయ సంఘం నివేదిక

సిఫారసులపై ముఖ్యమంత్రి వివరణ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, సెప్టెంబర్ 12—

పే కమిషన్ నివేదికను గురించి తక్కువగా అందనివేయవద్దని శాసనసభ్యులకు ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి నేడు విజ్ఞప్తిచేశారు.

నివేదికపై రెండు రోజులపాటు జరిగిన చర్చకు ముఖ్యమంత్రి జవాబిస్తూ. "పే కమిషన్ అయినా అల్లాటప్పా సిఫార్సులు చేయలేదు వనరులతో పాటు మొత్తం ఆర్థిక పరిస్థితిని అది పరిగణనలోనికి తీసుకొనవలసి వుంటుంది" అని అన్నారు. అయినప్పటికీ, ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం సానుభూతితో పరిశీలించగలదని ముఖ్యమంత్రి హామీ యిచ్చారు.

ఆర్థిక పరిస్థితి మెరుగుపడితే తన ఉద్యోగులకు నగదుగా వేతనాలను ఇవ్వడానికి రాష్ట్రప్రభుత్వం సమకంపడగలదని అన్నారు. "ఆంధ్రప్రదేశ్ ఏర్పడినప్పటినుంచి ఈ పనిని మేము చేస్తూనే వున్నాము". అని ఆయన చెప్పారు.

తక్కువ జీతాల ఉద్యోగులకు "ఎస్ ఇన్సెంటివ్"ను తొలగించే సమస్యను గురించి ప్రభుత్వం పరిశీలించగలదని ముఖ్యమంత్రి హామీ యిచ్చారు.

అంతకు ముందు. డెమోక్రాటిక్ ప్రంట్ ఉపనాయకుడు శ్రీ పి. రత్న ప్రభావతి తర్కము ముగిస్తూ, ధరలను అదుపుచేయక పోతే తన ఉద్యోగులకు ప్రభుత్వం ఏమీ చేయజాలదన్నారు. ఈ సమస్యను సమగ్రంగా పరిశీలించి పరిష్కరించడానికి ప్రభుత్వం కృషి చేయాలని. అప్పుడే ప్రభుత్వోద్యోగుల నిష్ఠాన్ని చూరగొనగలదని అన్నారు.

అంతకుముందు తర్కలో పాల్గొన్న సభ్యులందరూ కమిషన్ నివేదికను రద్దు చేయవలసిందిగా ప్రభుత్వానికి విజ్ఞప్తిచేశారు.

పే కమిషన్ నివేదిక అందరినీ అసంతృప్తులను చేసిందని, అదిచేసిన సిఫార్సులు సమర్థనీయమైనవిగా కాంగ్రెసు సభ్యుడు శ్రీ తులాబందుల నాగేశ్వరరావు అన్నారు.

జనసంఘం సభ్యుడు శ్రీ అన్నదాత మాధవరావు మాట్లాడుతూ. ఆర్థిక ఇబ్బందులన్నింటిని కమిషన్ పరిగణనలోకి తీసుకుని పనిచేసిన ఘనకార్యం ఇదొక్కటేనని అన్నారు ఉపాధ్యాయుల పరిస్థితిని మెరుగుపరచడంలో నివేదిక వివరమైనదిన్నారు. శ్రీ యర్లపాటి వెంకటరావు(డి ఎఫ్) మాట్లాడుతూ, జ్యూడిషియరీ ఉద్యోగులకు కూడా కమిషన్ న్యాయం చేకూర్చలేక పోయినదన్నారు.

ఉద్యోగులతోనే వేరుగా సంప్రతింపులు జరపాలని మరికొంతమంది సభ్యులు సూచించారు

శ్రీ ఆర్. మహానంద; "కొండనాలికకు మందుపేయబోతే పున్న నాలిక పూడిందట అలావుంది కమిషన్ రిపోర్టు."అనిపిస్తున్నది.

శ్రీ టి లక్ష్మారెడ్డి, శ్రీ జి. శివయ్య, శ్రీ ఆర్. సత్యనారాయణరావు. శ్రీ చౌదరి సత్యనారాయణ. శ్రీ గంట్లాన హార్యనారాయణ. శ్రీ సుతి ఈశ్వరీబాయి శ్రీ సుల్తాన్ సలాహుద్దీన్ ఒవైసీ కూడా నివేదికపై విమర్శలు చేస్తూ ప్రసంగించారు.

తర్కకు ముఖ్యమంత్రి జవాబు యిచ్చిన తర్వాత సభ రేపటికి వాయిదా పడింది.

నానక్‌సాగర్ ప్రాంతంలో విశేష నష్టం

యు. పి. ఆరోగ్య మంత్రి ప్రకటన

వారెల్లి, సెప్టెంబర్ 13 — నానక్‌సాగర్ డామును గండిపడడంవల్ల వచ్చిన వరదల కారణంగా కలిగిపోయినదానికి నష్టం రు. 10 కోట్లు వుండగలదని తెలిపారు.

నానక్‌సాగర్ అనకట్ట రక్షణకు బాధ్యులైనవారు అప్రమత్తంగా వ్యవహరించలేదని వారిపై చర్య తీసుకొనాలని స్థానిక ప్రజలు కోరినట్టు ఆరోగ్యమంత్రి తెలిపారు.

900 తులాల బంగారం పట్టివేత

మద్రాస్, సెప్టెంబర్ 12— ఒక లక్ష 80 వేల రూపాయల విలువచేసే 900 తులాల బంగారాన్ని మీనంబాకం విమానాశ్రయంలో ఒక ప్రయాణీకురాలి నుంచి కస్టమ్స్ అధికారులు పట్టుకున్నారు. ఆమె బొంబాయి నుంచి కార్వేల్లి విమానంలో ఇక్కడికి వచ్చింది. పేరు సుశీల, కస్టమ్స్ అధికారులు ఈ కేసుకు సంబంధించిన వివరాలు వేరు పరిస్తున్నారు

బొంబాయిలో పేలుడు

అయిదుగురు మృతి

బొంబాయి, సెప్టెంబరు 12—కెమికల్ గోడౌన్‌లో నేటి సాయంత్రం సంభవించిన పేలుడు ప్రమాదంలో అయిదుగురు మరణించారు. మరొక అయిదుగురు తీవ్రంగా గాయపడ్డారు

టేకులపల్లి దోపిడీ

12 మంది అరెస్టు

హైదరాబాద్, సెప్టెంబరు 12—ఖమ్మం జిల్లా టేకులపల్లి గ్రామంపై దాడి సందర్భంలో 12 మందిని పోలీసులు అరెస్టు చేశారు.

అపహరించిన ఆస్తి తిరిగి లభించినదు పోలీసు డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ జనరల్ శ్రీ ఎల్. జె. ఏ. విక్టర్ తెలిపారు.

కొందరు మంత్రులపై ప్రతిపక్షం తీవ్ర ఆరోపణలు

(1 వ పేజీ తరువాయి)

గౌరవం లేదు తిరుపతి దర్శనంలో కూడా రోజూ భారీ సిఫారసులు దొడిపిస్తున్నారు"

"కమ్మరి సంఘం కమ్మరి సంఘం, పనకార సంఘం పేరుతో లక్షలు కొట్లు కాజేస్తున్నారు. ఎంత తిన్నా మంగళగిరి పానకాలస్వామివలె మీకు దాలడం లేదు. ఇంకా ఎన్నులు వేయాలంటున్నారు

'గృహ నిర్మాణపై నగరంలో ఇళ్ళకు పట్టణాలలో పెద్దలిడుగులకు ఏమాత్రం పొంతన లేదు. నగరంలో మూడు అంతస్థుల భవనం మూడు నెలల్లో పూర్తయితే చిన్న పట్టణాలలో మామూలు స్కూలు భవనం మూడేళ్ళయినా పూర్తికాదు"

"పని కోసం స్వాహా అయినట్టు ఆడిట్ రిపోర్టులో ఉంది ఈ మింగుడు ఎందుకు అవరసాపింగ్ పేరుతో ఎందుకు కాజేస్తున్నారు సోషలిజం పేరుతో ప్రజలను ఎందుకు కోపపెడుతున్నారు"

"20 ఏళ్ళుగా కోట్లరూపాయలు తిన్న పెద్దన అనంతరం కూడా అనేకమంది త్రాగే నీటికి అలమటిస్తున్నారు

"మంత్రులు శక్తులను పోషించుకునేందుకు మొక్క కొన్న మొదలైన వాటి ఎగుమతిపై కన్నుబడి పెట్టారు"

బంధువులు ఉద్యోగాలు తీస్తే వాళ్ళ ఇనుడు కొడుతుంది. మరేదైనా ఇచ్చి తగ్గించుకోండి మంచి పని చేసి పేరు తెచ్చుకోండి" అని శ్రీ లచ్చన్న అన్నారు

శ్రీ రాజేశ్వరరావు విమర్శ

మిత్రవాద కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ పి హెచ్ రాజేశ్వరరావు మాట్లాడుతూ, అర్థికంగా రాష్ట్రాన్ని అభివృద్ధిచేయడంలో ప్రభుత్వం విఫలమైనదని. అంతేకాకుండా తమ అధికారాన్ని పటిష్టం చేసుకొనడానికి మాత్రమే ఆర్థిక వ్యవస్థను మంత్రివర్గం ఉపయోగించుకొంటున్నదని ఆరోపించారు.

ప్రశాస్త్యాన్ని వికేంద్రీకరణవల్ల అధికారంలోవున్న పార్టీకి సిబ్బంది అధికార పాత్రలు సృష్టించబడినట్టు ఆయన పేర్కొన్నారు.

వ్యవసాయ కార్మికులకు కనీస వేతనాల చట్టం అమలు జరిపే విషయంలో కూడా ప్రభుత్వం విఫలమైనదని ఆయన ఆరోపించారు

అదనపు భూమిశిస్తు విధింపుపై సుప్రీంకోర్టు ఇచ్చిన నిర్ణయానికి విన్నంగా ప్రభుత్వం వ్యవహరిస్తున్నదని అందువల్ల అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టడం సబబేనని ఆయన అన్నారు.

కాంగ్రెసు సభ్యుడు డాక్టర్ టి. వి ఎస్. జలపతిరావు మాట్లాడుతూ. 1962 లో అదనపు భూమిశిస్తు చట్టం ఆమోదించబడిన తరువాత జనరల్ ఎన్నికలలో కాంగ్రెసు పార్టీపై ప్రజలు పూర్తి నిర్వాసాన్ని వ్యక్తం చేశారని అందువల్ల అదనపు భూమిశిస్తు సమస్యపై అవిశ్వాస తీర్మానం ప్రతిపాదించవలసిన అవసరంలేదని అన్నారు

"మేము చెప్పేది మేము ఎంతచెబుతున్నా, అని వినకుండా మీరు చెప్పేదే మీరు చెబుతున్నారు. అసలీతి గురించి విన్నాడు చేయడంలో కొత్తఅంశమేమీలేదు" అనిఅన్నారు.

"మొత్తం ప్రపంచంలోనే వున్న అని రీతే ఇక్కడ కూడా వున్నది. ఈ అవిశ్వాసతీర్మానం ప్రభుత్వానికి ఏమీకొత్తగా సృష్టించదు జరగలేదని. "నర్వేజన మతినోభవంతు'అన్న తన పవిత్ర బాధ్యతను నిర్వర్తించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైనదన్న విషయాన్ని అందరికీ వెల్లడిచేయడమే తమ ఉద్దేశ్యమని అన్నారు.

కరీంనగర్‌లోని ఒక అంగనికి వసతిగృహం వస్తే, దానిని హృదయానికి పాఠకుండా నిలారించడం శోచనీయమని ఆయన ఈ సందర్భంగా ఉదాహరించారు ఇంతకు ముందే తెచ్చిన ఋణాలపై వడ్డీలను చెల్లించడం కోసం తిరిగి ఋణాలను తెచ్చుకోవడం ప్రభుత్వానికి అవమానకరమైన విషయమని ఆయన అన్నారు

శ్రీ బి నరసింహారెడ్డి (మార్క్సిస్టు) మాట్లాడుతూ, కేవలం 144వ సెక్షన్ సహాయంతోనే ప్రభుత్వం నడిపిస్తున్నదని ఆరోపించారు

"పరిపాలన కలుషితమైనదని కేవలం ప్రతి ఎకరం వారం సేయు మాత్రమే చెప్పడం లేదు కాంగ్రెసులో కూడా చాలా మంది పైకి చెప్పలేక లోపలకుమిలి పోతున్నారు అని ఆయన అన్నారు

కాంగ్రెసు సభ్యుడు శ్రీ అక్కినేని భాస్కరరావు ప్రసంగిస్తూ భూమిశిస్తును రద్దుచేయాలని కోరడంకన్నా తమకు ఎక్కువ సౌకర్యాలు కల్పించాలని రైతులు కోరడం మంచిదని అన్నారు. ఒక బస్తాకు దాన్ని ఆమ్మి ఆడబ్బుతో హెచ్చించిన భూమి శిస్తును చెల్లించగల స్థితిలో ప్రస్తుతం రైతు వున్నాడని, ఇదేస్థితి 20 సంవత్సరాల క్రితం రైతులకులేదని ఆయన వివరించారు.

ప్రస్తుతం అభివృద్ధి కార్యక్రమాలను అభివృద్ధి సాధించడం జరుగుతున్నదని. ప్రతిపాదిత ఈ పత్రాన్ని అంగీకరించాలని ఆయన అన్నారు

ఎస్.ఎస్.పి సభ్యుడు శ్రీ కె. బుచ్చిరాజు మాట్లాడుతూ ప్రశాస్త్యాన్ని వికేంద్రీకరణవల్ల విద్యుత్ జీవితం అభివృద్ధి కావడంకన్నా అధమస్థితికి దిగజారిపోయిందని అన్నారు.

ప్రభుత్వానికి ఏదో కొంత లాభం వుండబట్టే మద్యపానాన్ని రద్దుచేయడం లేదు అని ప్రజలు అనుకొంటున్నారు' అని ఆయన వివరించారు

అవిశ్వాస తీర్మానంపై తిరిగి సాయంత్రం చర్చ కొనసాగించే నిమిత్తం అసెంబ్లీ వాయిదాపడింది

ముఖ్యమంత్రిపై శ్రీ లచ్చన్న ఛలోక్తి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, సెప్టెంబర్ 13— జనవరిలో నేడు శ్రీ గౌతు లచ్చన్న ప్రస్తావించిన "బోడి ఛలోక్తి ఒకటి నిమిషంపేపు పెద్దపెద్దన నవ్వులకు కారణమైనది

అవిశ్వాస తీర్మానంపై సీరియస్‌గా ప్రసంగం జరుగుతున్నప్పుడు ఇచ్చట ప్రసంగం అందరూ అసక్తితో విన్నారు. 'ఈ విషయం మొదటికొనాలని ముఖ్యమంత్రి వద్దకు ఎవ్వరు వెళ్ళినా అయన బోడి తిప్పే చిరునవ్వు నవి చూద్ద

సూయెజ్ కాల్వలో తిరిగి నౌకల రాకపోకలు

త్వరలో ప్రారంభించడానికి కృషిచేస్తున్నట్టు అరబ్ రిపబ్లిక్ విదేశాంగమంత్రి వెల్లడి

మాస్కో, సెప్టెంబర్ 13 — సూయెజ్ కాల్వలో నౌకల రాకపోకలను తిరిగి సాధ్యమైనంత త్వరలో ప్రారంభించడానికి తాము, సోవియెట్ యూనియన్ కృషి చేస్తున్నట్టు అరబ్ రిపబ్లిక్ విదేశాంగ మంత్రి రియాద్ నిన్న ఇక్కడ చెప్పారు.

సోవియెట్ ప్రభుత్వవార్తాపత్రికకిచ్చిన ఇంటర్వ్యూలో రియాద్ మాటాడుతూ సూయెజ్ కాల్వ మూసివేతకు ఇజ్రాయెల్ కారణమని ఆరోపించారు.

ఇజ్రాయెల్ దుర్మార్గమణచి శాంతిని సాధ్యమైనంత త్వరలో తుదివిజయాలన్న లక్ష్యంతో తాము కృషి చేస్తున్నామని ఆయన అన్నారు. సూయెజ్ కాల్వలో నౌకల రాకపోకలను తిరిగి ప్రారంభించడానికికూడా కృషి చేస్తున్నట్టు ఆయన చెప్పారు.

పశ్చిమ ఆసియాలో శాంతిస్థాపన జరుగుతోందని యుగోస్లావియా ప్రెసిడెంట్ టిటో రూపొందించిన పథకాన్ని గురించి మహమ్మద్ రియాద్ క్రెమ్లిన్ నాయకులతో చర్చించారు.

జెరూసలెంలోని జోర్డాన్ విభాగం

న్యూయార్క్, సెప్టెంబర్ 13 — తెరూషలేంలోని జోర్డాన్ విభాగాన్ని తమ దేశంలో విలీనం చేసుకోవడానికి అవసరమైన చర్యలు గైకొంటున్నట్టు ఇజ్రాయెల్ వాయుసేనలు స్వదేశం చేసినట్టు ఐక్యరాజ్యసమితి ప్రధాన కార్యదర్శి ఊతాంత్ ప్రకటించారు.

ఎల్‌కంటారా వద్ద ఇజ్రాయెల్ విమానం కూల్చివేత

ఎల్‌కంటారా వద్ద నిన్న ఇజ్రాయెల్ విమానాన్ని తమ విమాన విధ్వంసక దళాలు కూల్చివేసినట్టు కయిరో రేడియో ఒక ప్రసారంలో పేర్కొన్నది.

రూ 20/-లకే వాచి

మేము కొత్తగా కనిపెట్టిన స్కీముద్వారా రూ 147/-ల విలువగల రోమర్ పాప్యులర్ వాచీలు 20/- లకే పొందండి. ఈ రోజే ఆర్డరు చేయండి. Romer Agencies (A.P.-15) Box 1441, DELHI-6

ఆంధ్ర యూనివర్శిటీ

యంజనీరింగు హాస్టల్సు, వాల్తేరు

టెండరు నోటీసు

1967 అక్టోబరు 1వ తేదీనుండి 1968 మార్చి 31వ తేదీ వరకు ఈ క్రింది అయిటంలు సరఫరాచేయుటకుగాను వారెవ, ఆంధ్ర యూనివర్శిటీ యంజనీరింగు హాస్టల్సు (వాల్తేరు కాంపస్) నే సీల్డు టెండర్లు కోరబడుచున్నవి.

1) వంటచెఱకు
2) పాలు
3) నెయ్యి
4) విస్తరాకులు
5) కాయధాన్యములు మిర్చి, చింతపండు
6) (ఎ) మటన్, ఎముకలు లేకుండా (బి) మటన్, ఎముకలతో (సి) చికెన్ (డెడ్.
7) చేపలు
8) గుడ్లు
9) కూరగాయలు
10) యిండ్లకు కూరగాయలు.

హాస్టలు ఆఫీసులో 1967 సెప్టెంబరు 21వ తేదీ గురువారం సా॥ 3 గంటలవరకు టెండర్లు తీసికొనబడును రూ 1.50 మాత్రమే చెల్లించి వివరములతో షెడ్యూళ్ళు మరియు పరతులు హాస్టలు ఆఫీసునుండి పొందవచ్చును

కె. కోటేశ్వరరావు,
వార్డెన్,
యంజనీరింగు హాస్టల్సు,
ఆంధ్ర యూనివర్శిటీ, వాల్తేరు.

వర్గీకృత ప్రకటన

ప్రకటన

శ్రీ టి. రామచంద్రం, బ్రాహ్మణవెలి (అప్పన్నపేట) తా॥ పెద్దపల్లి, జి॥ కరీంనగరమునకు చెందినవాడనైనందున నీవీరి ఉండవలసిన గృహము మరియు రాంగుండం (లాల్‌బహదూర్‌శాస్త్రి నగర్) లో ప్లాటు స్థలము గలదని నమ్మి అమ్ముటం కొరకు నీవు మరియు నాచేత అప్పగించి పొందుటకు నీకు సర్వహక్కులు లేవు ఎందుకనగా అని నీ ఒక్కనే కపటోపాయముతో సంపాదించినకారణ కారణ పైధనముగా ఎవరికైనను జ్ఞానవారి వర్తమానములు పంపాల్సిందవు

టి. రామస్వామి
23.8.1967 (నీ పత్రికా ప్రతి)



హైదరాబాద్‌లో ఆంధ్రదేశ్ సహకార కారకర్తలు చేసిన సన్మానానికి సమాధానమిస్తున్న ఉపరాష్ట్రపతి శ్రీ వి. వి. గిరి ఆయనకు కుడిప్రక్క రాష్ట్ర సహకార శాఖ మంత్రి శ్రీ విజయభాస్కరరెడ్డిని కూడా చూడవచ్చు

బయా ప్రాంత విమానాశ్రయం ధ్వంసం

నైజీరియా విమానాలదాడిలో

బావోన్, సెప్టెంబరు 13 — ఎనిగువద్ద నున్న బయాఫ్రా విమానాశ్రయంపై నిన్న తమ విమానాలు దాడిచేసి, విమానాశ్రయాన్ని విధ్వంసం చేశాయని. బయాఫ్రాకు చెందిన రెండు బి.26 విమానాలను కూడా విధ్వంసం చేశాయని నైజీరియా నిన్న ప్రకటించింది.

నిన్న జరిపిన దాడులలో ఎనుగు వద్దనున్న కంట్రోల్ టవర్‌కు నిప్పుపెట్టడం జరిగిందని, ఎన్.27 రోకర్ ప్రెండ్‌షిప్ విమానాన్ని కూడా విధ్వంసం చేయడం జరిగిందని ప్రభుత్వం నేడిక ప్రకటన చేసింది.

పారిశ్రామిక రంగంలో రష్యా పురోగతి

టాస్ వార్తాసంస్థ వివరణ

మాస్కో, సెప్టెంబర్ 13 — పారిశ్రామిక రంగంలో సోవియెట్ యూనియన్ అభివృద్ధి 10 శాతానికి చేరినట్లు అధికార వార్తా సంస్థ టాస్ తెలియజేసింది. ఈ అభివృద్ధి రేటు మరింతగా పెరిగే మార్గములు కలవని కూడా ఆ వార్తా సంస్థ విల్లడించింది.

ఇ తకుపూర్వం పరిశ్రమలపై కట్టుబడ్డగావున్న ప్రభుత్వం అజమాయిషీని తగ్గిస్తూ కొన్ని పంపకాలను చేసిన దృష్ట్యా అభివృద్ధి సాధ్యపడినట్టు ఆ వార్తా సంస్థ వెల్లడించింది.

అమెరికా, రష్యాల మధ్య ఉత్పత్తిలో గల తేడాను తగ్గించి చేయవచ్చునని దీనివల్ల స్పష్టమైనదని ఆ వార్తాసంస్థ వెల్లడించింది.

"ఇండియా తన సరిహద్దులను కాపాడుకోవగలదు"

చైనా సేనలకవ్వింపు చర్యలపై ఉపప్రధాని శ్రీ మురార్జి స్పష్టీకరణ

ఫార్మోజాకూడా స్వతంత్ర దేశమని, వాస్తవానికి రెండు చైనాలు కలవని, వివరణ

వాషింగన్, సెప్టెంబర్ 13 — సిక్కిం సరిహద్దులో పోరాటం విస్తృతమైన పథంలో ఇండియా తనకుతాను కాపాడు కోగలదని భారత ఉపప్రధాని శ్రీ మురార్జీ దేశాయ్ స్పష్టం చేశారు.

ఆయన నిన్న ఇక్కడ పత్రికలవారితో మాట్లాడుతూ ఫార్మోజా స్వతంత్ర దేశమని, వాస్తవానికి రెండు చైనాలు కలవని చెప్పారు.

సిక్కిం సరిహద్దులో పోరాటం దీర్ఘకాలం కొనసాగుతుందని తాను భావించడం లేదని ఆయన అన్నారు.

అదే పెద్ద పోరాటంగా మారినప్పటికీ 1962 అక్టోబరులో కంటె గట్టిగా భారత సైన్యం మాతృదేశాన్ని పరిరక్షించుకోవగలదని శ్రీ దేశాయ్ స్పష్టం చేశారు.

సిక్కిం - టిబెట్‌ల మధ్య సరిహద్దు స్పష్టంగావున్నదని. ఆ సరిహద్దు విషయంలో వివాదం ఎలెత్త వలసిన అవసరం లేదని భారత ఉపప్రధాని పేర్కొన్నారు.

ఆయుధాల కొనుగోలు సమస్య

అమెరికా రక్షణ మంత్రి రాబర్టు మెక్‌నమారాతో చర్చలలో ఆయుధాలకొనుగోలును గురించి ప్రస్తావించలేదని ఆయన చెప్పారు.

"ఫార్మోజా కూడా స్వతంత్ర దేశమే"

అత్యరాజ్యసమితిలో రెండు చైనాలకు సభ్యత్వమివ్వాలన్న ప్రతిపాదనను ఇండియా బలపరచగలదా అని ప్రశ్నించగా ఫార్మోజా కూడా స్వతంత్ర దేశమేనని, రెండుచైనాలు వున్నవని శ్రీ దేశాయ్ సమాధానం చెప్పారు.

సమితిలో చైనాకు సభ్యత్వ మివ్వాలని ఇండియా ప్రతిపాదించలేదని, ఎవరైనా ఆ ప్రతిపాదన చేస్తే లాభకరమే. నైతిక, కారణాల దృష్ట్యా దానికి అనుకూలంగా ఓటుచేయగలమని శ్రీ దేశాయ్ అన్నారు.

ఫార్మోజాతో ఇండియా సంబంధాలను గురించి ప్రస్తావించగా, ఫార్మోజాతో దౌత్య రాజ్యాంగ సంబంధాలు లేనప్పటికీ ఏదో ఒక రకమైన సంబంధాలు కలవని భారత ఉపప్రధాని చెప్పారు.

అణ్వస్త్ర వ్యాప్తి విరోధం, వియత్నాం, ఇండియా ఆర్థిక పరిస్థితికి సంబంధించిన ప్రశ్నలకు కూడా శ్రీ దేశాయ్ బదులు చెప్పారు.

"చైనా, పాకిస్తాన్‌లతో శాంతిని కోరుతున్నాము"

చైనా, పాకిస్తాన్‌లతో శాంతియుత మనుగడ కొనసాగించాలనే ఇండియా అభిలషిస్తున్నదని. అయితే దానికి ఇండియా ప్రాదేశిక సమగ్రతను వణంగా పెట్టలేమని ఆయన స్పష్టంచేశారు.

శాంతి, ఆర్థిక పురోగతికోసం కృషి చేస్తున్న ఇండియా తన పొరుగు దేశాలతోను, మిగతా ప్రపంచంతోను శాంతితో మెలగాలని వాంఛిస్తున్నదని అయనఅన్నారు.

అమెరికా పర్యటన లక్ష్యం

తమ దేశాల మధ్య అవగాహన, మైత్రీభావం పెంపొందించుకోవడమే తన పర్యటన లక్ష్యమని శ్రీ దేశాయ్ అన్నారు

వెంటనే యుద్ధ విరమణ జరగాలని ఇండియా సూచించినదని. ఇండియా పోరాటం జరపాలని అభిలషించడం లేదని దానికి ఇది సాక్ష్యమని శ్రీ దేశాయి అన్నారు.

నా తూలా కమిటీ సరిహద్దు స్పష్టంగా వున్నదని దాన్ని పీకింగ్ కూడా అమోదించినదని ఆయన అన్నారు.

యుద్ధంద్వారా తయారు చేయరాదన్నదే ఇండియా దృఢ సంకల్పమని శ్రీ దేశాయ్ పునరుద్ఘాటించారు.

ప్రజలు తమకు కావాలనుకొనాలన్న దృఢ సంకల్పంతో వుంటే ప్రపంచంలో ఏ దేశం కూడా ఓడించజాలదని శ్రీ దేశాయి అన్నారు

ఆహారి పరిస్థితి

ఇండియాలో ఆహార పరిస్థితిని గురించి ప్రస్తావిస్తూ వర్షాలు ఇప్పటివరకు బాగానే వున్నవని వర్షాలు బాగా వుంటే ఈ ఏడాది 9 నుండి 9½ కోట్ల టన్నుల ఆహార ధాన్యాలు ఉత్పత్తి కాగలవని ఆయన అన్నారు. అయినా కొంత ఆహారధాన్యాలను దిగుమతి చేసుకోవలసి వుంటుందని ఆయన అన్నారు.

రాసాన్న సల్లు. అమెరికా సంవత్సరాలలో ఆహారం విషయంలో ఇండియా స్వయంసమృద్ధి సాధించగలదన్న ఆశ్వాసాన్ని శ్రీ దేశాయి వ్యక్తంచేశారు.

ఎరువుల పరిశమకు అమెరికా పెట్టుబడులు

ఎరువుల పరిశమకు అమెరికా పెట్టుబడులను గురించి ప్రస్తావిస్తూ ఈ పెట్టుబడులు పెట్టబడినా లాభాలు మాత్రమేగాక దేశానికి కూడా లాభదాయకంగా వుండాలని భారత ఉపప్రధాని అన్నారు.

వియత్నాం సమస్య

వియత్నాం సమస్యకు సైనిక పరిష్కారం కంటె రాజకీయ పరిష్కారం కనుగొనవలసిన అవసరం వుందని ఇండియా భావించడంలేదని దానికి రాజకీయ పరిష్కారం కనుగొనవలసిన బాధ్యత ఒక్కటు కృషి చేయాలని శ్రీ దేశాయ్ అన్నారు

కుటుంబ నియంత్రణ

కుటుంబ నియంత్రణ కార్యక్రమాన్ని విస్తృతం చేయడానికి గైకొనబడ్డ చర్యలను గురించి శ్రీ దేశాయ్ వివరించారు.

కాశ్మీర్ సమస్య

జమ్మూ కాశ్మీర్ ఇండియాలో అంతర్భాగమని గుర్తించడం ద్వారా మాత్రమే కాశ్మీర్ సమస్య పరిష్కారం కాగలదని ఆయన అన్నారు.

ఇజ్రాయెల్‌తో సంబంధాలు

ఇజ్రాయెల్‌తో ఇండియా సంబంధాలను గురించి అడిగిన ప్రశ్నకుసమాధానం చెబుతూ పశ్చిమ ఆసియాలో ఉద్రిక్తతను పెంచాలని ఇండియా కోరదంలేదని ఇజ్రాయెల్‌ను ఇండియా గుర్తి చివసడంలో ఆశ్చర్యకర ఉద్రిక్తత పెరిగగలదని శ్రీ దేశాయ్ వ్యక్తం చేశారు.

భాషా సమస్య

అధికార భాషగా ప్రవేశపెట్టడానికి కూడా హిందీ అభివృద్ధి చెందేవరకు ఆంగ్లభాష భాషగా ఇంగ్లీషు వుండగలదని భారత ఉపప్రధాని తెలియజేశారు.

ఇన్నర్ మంగోలియాకు చైనా అంతర్యుద్ధం విస్తరణ

కొన్ని ప్రాంతాలు మావో ప్రతికూలుర అధీనంలోకి వచ్చినట్టు తైపే వెల్లడి

తైపే, సెప్టెంబర్ 13 — ఇన్నర్ మంగోలియాలో మావో అనుకూల, ప్రతికూల వర్గాల మధ్య తీవ్రపోరాటం జరుగుతున్నట్టు కమ్యూనిస్టు చైనా రేడియో ప్రసారం చేసినట్టు జాతీయ చైనా వార్తాసంస్థ వెల్లడించింది.

ఈ పోరాటం పరిణంగా శతకాల నాటి రాజకీయాలకు తీవ్ర అంతరాయం ఏర్పడినదని, పారిశ్రామిక వ్యవసాయ ఉత్పత్తి కుంటువడినదని ఆ వార్తాసంస్థ ఎత్తిచూపింది

మావో శత్రువులు పోరాటం ప్రారంభించి ఇన్నర్ మంగోలియాలో కొన్ని ప్రాంతాలను స్వాధీనం చేసుకున్నట్టు కమ్యూనిస్టు చైనా పేర్కొన్నదని జాతీయ చైనా కేంద్ర వార్తాసంస్థ వెల్లడించింది

కౌంటన్‌లో అంతర్యుద్ధం

కౌంటన్ నగరం చుట్టూ ఉన్న తల్లవాయి మూడున తిపాకి కాల్పులతో ప్రతిధ్వనించింది మావో అనుకూల, ప్రతికూలవర్గాల మధ్య తీవ్ర పోరాటం జరిగినట్టు కౌంటన్ నుంచి హాంకాంగ్ వచ్చిన ప్రయాణీకులు తెలియజేస్తున్నారు

యుటిసాషాన్ స్టేడియం పెద్ద మావో వర్గీయులపై ప్రతికూల వర్గాలవారు ఆకస్మికంగా దాడి చేయడంతో ఈ పోరాటం చెలరేగింది.

చైనా సైన్యం తోడ్పాటు చేసుకోనే వరకు విన్న ఉదయం 8.00 గంటల వరకు ఈ కాల్పులు కొనసాగినవి.

సంఘర్షణ జరిగి 20 వేలమంది సైనికులు హుటాహుటిని వెళ్ళినట్టు అక్కడి మంచి హాంకాంగ్ వచ్చిన ప్రయాణీకులు తెలియజేశారు.

ఆయుధ విసర్జనకు మావో ప్రతికూలుర షరతు

కౌంటన్ నగర మేయర్‌ను, సైనికాధికారిని విడుదల చేస్తే, తాము ఆయుధ విసర్జన చేయగలమని మావో ప్రతికూల వర్గాలవారు పేర్కొన్నారు

కౌంటన్ నగరం చైనా సైన్యం అధీనంలోకి వచ్చినట్టు పరోక్షంగా తెలియజేస్తున్నది.

మకావో - కౌంటన్‌ల మధ్య రాకపోకలకు అంతరాయం

గత అదివారంనుంచి మకావో - కౌంటన్‌ల మధ్య రాకపోకలకు అంతరాయం ఏర్పడినట్టు విన్న తెలియవచ్చింది.

సరిహద్దు దాటి వెళ్ళడానికి ప్రయత్నించిన కూలీలను కోళ్ళకేసారాలను సైనికులు తిప్పికొట్టారు.

బిడ్డను చంపి తల్లి ఆత్మహత్య

సూరత్, సెప్టెంబర్ 13 — ఉత్తరతో నివుంటున్న ఒక గృహిణి తన మూడు సంవత్సరాల కొడుకును బావిలో ఎత్తివేసి ఆమెకూడా బావిలోపడి ఆత్మహత్య చేసుకున్నది ఈ సంఘటన గత సోమవారం ఛత్రీ తాలూకా కాకడ్‌పెర్ గ్రామంలో జరిగింది

తల్లి చిన్నవాని మృతిదేహాలు రెండూ బావినుంచి వెలికి తీయబడినవి.

"విమానదాడులకు భయపడబోము"

ఉత్తర వియత్నాం ప్రెసిడెంట్ స్పష్టీకరణ

టోక్యో, సెప్టెంబరు 13 — వియత్నాం ప్రజలు అమెరికన్ బాంబులకు, కాల్పులకు భయపడబోరని ఉత్తర వియత్నాం ప్రెసిడెంట్ హోచిమిన్ నిన్న స్పష్టంచేశారు.

దక్షిణ వియత్నాం విమోచన సంఘటనకు ఎదిగిన ఒక సందేశంలో ఆయన ఇలా పేర్కొన్నారు:

"మన గడ్డపై దుర్మార్గమణ దాడులు ఒక్కటు కూడా వుండకుండా తరిమి వేయాలన్న దృఢసంకల్పంతో మనము వున్నాము

హానోయి అధికార వార్తాసంస్థ ఈ సందేశం యొక్క పాఠాన్ని ప్రసారం చేసింది.

స్వాజిలెండుకు సంపూర్ణ స్వాతంత్ర్యం

ఎంబాబానే(స్వాజిలెండ్) సెప్టెంబరు13. 1968 సెప్టెంబరు 6వ తేదీనాటికి తమ దేశానికి సంపూర్ణ స్వాతంత్ర్యం మంజూరు చేయాలని బ్రిటన్‌ను కోరుతూ స్వాజిలెండ్ పార్లమెంటు నిన్న ఏకగ్రీవంగా తీర్మానించింది.

బెంగుళూరులో జరిగిన 13వ ఎగుమతి పేలంలో పెట్టిన 1888 టన్నుల కాఫీ కొనబడ్డట్టు వార్తగా అమ్ముడుపోయాయని బెంగుళూరు వార్త

1966 లో తేయాకు ఉత్పత్తి

కలకత్తా, సెప్టెంబర్ 13 — మన దేశంలో 1966 లో తేయాకు ఉత్పత్తి 37 కోట్ల 48 లక్షల కిలోగ్రాములు అయింది. ఇది 1965 లో జరిగిన తేయాకు ఉత్పత్తికన్నా 84 లక్షల కిలోలు అధికం 1966-67 లో 19 కోట్ల 4 లక్షల కిలోల తేయాకు ఎగుమతి అయింది. దాని విలువ రు 156 కోట్ల 20 లక్షలు.

యు. పి., బీహార్‌లలో గంగాజల ప్రళయం

బక్సార్, సాహెబ్‌గంజ్ ప్రాంతాలలో దాదాపు 15 లక్షల మంది నిరాశ్రయులైనారట

వరద బాధితులకు ఉదారంగా తోడ్పడాలని దేశ ప్రజలకు కేంద్రమంత్రి రామసుభగ్‌సింగ్ విజ్ఞప్తి

పాట్నా, సెప్టెంబర్ 13 — గంగానది వరదల కారణంగా 1250 దదరపు మైళ్ళ ప్రాంతం ముంపుకు గురికాగా. 15 లక్షల మంది ప్రజలు వరద ప్రాంతాలలో పర్యటించి వచ్చిన రాష్ట్ర పోలీసు శాఖ మంత్రి శ్రీ రామానంద్ తివారి విలేకరులతో చెప్పారు.

బీహార్ రాష్ట్రంలో దాదాపు 15 లక్షల మంది నిర్వాసితులయ్యారని వచ్చిన రాష్ట్ర పోలీసు శాఖ విలేకరులతో చెప్పారు.

బహరాచ్ జిల్లా ఇక్కడకు, కాంకార్ వరగణాల జిల్లాలకు సాహెబ్‌గంజ్‌కి మధ్య వరికి రెండు వైపుల మూడు వందల మైళ్ళ పొడవున ఈ ముంపు సంభవించినదని ఆయన చెప్పారు

శ్రీ తివారీ నాలుగు రోజులపాటు వరద జిల్లాలను లాంచీమీద వరద ప్రాంతాలలో పర్యటించి నిన్ననే తిరిగి వచ్చారు.

అందులు మానవ దేహాలను, పశువుల కళేబరాలను వరద నీటిలో కొట్టుకొని పోవడాన్ని తాను చూశానని శ్రీ తివారీ చెప్పారు.

బీహార్ రెవిన్యూ మంత్రితోపాటు బహరాచ్, సాహెబ్‌గంజ్, ముజఫర్‌పూర్, మాంఘీర్ జిల్లాలలో వరద ప్రాంతాలను విమానంలో నుంచి చూచిన కేంద్రమంత్రి శ్రీ రామసుభగ్‌సింగ్ మహారాష్ట్ర జిల్లాలో దాదాపు 300 దదరపు మైళ్ళ ప్రాంతంలో "వాస్తవ ఉత్తరప్రదేశ్ ఆరోగ్య మంత్రి శ్రీ ప్రతాప్ సింగ్ ముఖ్యమంత్రికి టెలిఫోన్‌ద్వారా తెలియజేశారు.

అయితే, మృతుల సంఖ్య 600 వరకు పెరగవచ్చునని వారెలో పి. టి. ఐ విలేకరితో ఒక ఇంటర్వ్యూలో ఆరోగ్య శాఖ మంత్రి చెప్పారు

రాష్ట్రంలో 112మంది మృతి

ఉత్తర ప్రదేశ్‌లో నిన్నటివరకు వరదలలో 112 మంది మరణించినట్టు అధికారయుతంగా తెలియవచ్చింది. దాదాపు 74వేల గృహాలు పడిపోగా, 13.40 లక్షల ఎకరాల ఖరీఫ్ పంట ధ్వంసమై పోయింది.

నానక్‌సాగర్ ఆనకట్ట

లక్నో, సెప్టెంబర్ 13—45 మంది వరదలలో మృతిచెందినట్టు 17 మంది కాడ తెలియనట్టు తనకు ఇంతవరకు వార్తలు అందాయని నానక్‌సాగర్ ఆనకట్ట క్రింద దెబ్బతిన్న గ్రామాలలో పర్యటిస్తున్న ఉత్తరప్రదేశ్ ఆరోగ్య మంత్రి శ్రీ ప్రతాప్ సింగ్ ముఖ్యమంత్రికి టెలిఫోన్‌ద్వారా తెలియజేశారు.

ఉత్తరప్రదేశ్‌లో ప్రమాదస్థాయినిమించి వరద

బల్లియా, సెప్టెంబర్ 13 — గంగానదికి నిన్న 1943 వరద మట్టంపై ఒక అడుగు అధికంగా వరద వచ్చింది. అంచే ప్రమాదస్థాయినిమించి నాలుగు అడుగుల వరద ప్రవహించవలసివస్తున్నది.

రాష్ట్రంలో 112మంది మృతి

ఉత్తర ప్రదేశ్‌లో నిన్నటివరకు వరదలలో 112 మంది మరణించినట్టు అధికారయుతంగా తెలియవచ్చింది. దాదాపు 74వేల గృహాలు పడిపోగా, 13.40 లక్షల ఎకరాల ఖరీఫ్ పంట ధ్వంసమై పోయింది.

నానక్‌సాగర్ ఆనకట్ట

లక్నో, సెప్టెంబర్ 13—45 మంది వరదలలో మృతిచెందినట్టు 17 మంది కాడ తెలియనట్టు తనకు ఇంతవరకు వార్తలు అందాయని నానక్‌సాగర్ ఆనకట్ట క్రింద దెబ్బతిన్న గ్రామాలలో పర్యటిస్తున్న ఉత్తరప్రదేశ్ ఆరోగ్య మంత్రి శ్రీ ప్రతాప్ సింగ్ ముఖ్యమంత్రికి టెలిఫోన్‌ద్వారా తెలియజేశారు.

అయితే, మృతుల సంఖ్య 600 వరకు పెరగవచ్చునని వారెలో పి. టి. ఐ విలేకరితో ఒక ఇంటర్వ్యూలో ఆరోగ్య శాఖ మంత్రి చెప్పారు

ఆహార ధాన్యాల దొంగ వ్యాపారులు, బ్లాక్‌మార్కెట్‌దారులపై తీవ్రచర్యలు

నిర్దిష్ట సంఘటనలను తమదృష్టికి కొనివస్తే తప్పక గైకొంటామని మంత్రి హామీ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, సెప్టెంబర్ 13 — ఆహార ధాన్యాల దొంగవ్యాపారులపైన, బ్లాకుమార్కెట్టుదారులపైన నిర్దిష్ట సంఘటనలు తమ దృష్టికి కొనివస్తే ప్రభుత్వం తీవ్ర చర్య గైకొనగలదని ఆహారశాఖ మంత్రి శ్రీ వి. బి. రాజు నేడు హామీ పడినారు.

కొందరు బ్లాకుమార్కెటు దారులపై గట్టి శిక్ష గైకొంటే, అది అలాంటి పాలిటికల్ వ్యక్తులకు కార్యకలాపాలకు దిగే ఇతరులకు కూడా భయంకలిగించేదిగా కాగలదని ఆయన చెప్పారు.

నగరానికి ఆహారం వస్తుల్లోపైన, జిల్లాలనుండి ఆరుగుతున్న దొంగవ్యాపారంపైన వచ్చిన అనేక ప్రశ్నలను సమాధానమిస్తూ మంత్రి పైవిధంగా చెప్పారు. శాసనసభలో నేడు దాదాపు అర్ధగంటపాటు, ఈ సమస్య ప్రశ్నోత్తరాల సమయంలో ప్రాధాన్యం వహించింది.

అనంతపురం, కర్నూలు జిల్లాలనుంచి దొంగవ్యాపారం జరుగుతున్నదనే వార్త వార్తి మంత్రి అంగీకరించలేదు. ఆ జిల్లాల నుంచి దొంగవ్యాపారం జరుగుతున్నదని ప్రతిపక్ష సభ్యులేకాక, కొందరు కాంగ్రెసు సభ్యులు కూడా ఆరోపించారు.

ఇది "స్వల్పంగా జరిగే దొంగవ్యాపారమని" ఆయన అన్నారు. అయితే "దొంగతనంగా జరిపే వ్యాపారం కనుక రాష్ట్రాల మంచి దొంగతనంగా జరిగే ఆహారధాన్యాల రవాణా ఎంత మేరకు జరిగేది 'ఊహామాత్రమే'నని మంత్రి చెప్పారు.

గత నెల నాగార్జునసాగర్‌లో ప్రధాని ప్రసంగించిన కాంగ్రెసు లెజిస్లేటర్ల సమావేశంలో రాష్ట్రం నుంచి దాదాపు రెండు లక్షల టన్నుల ఆహారధాన్యాలు దొంగతనంగా ఇతర రాష్ట్రాలకు రవాణా చేయబడుతున్నట్టు ముఖ్యమంత్రి చెప్పిన విషయం పాఠకులకు విదితమే

ఇండిపెండెంటు సభ్యుడు శ్రీ సి. వి. కె రావు "అసలు ప్రభుత్వమనేది వున్నదా? అధికారులు వున్నారా?" అని తీవ్రమైన వ్యాఖ్య చేశారు.

మంత్రి సమాధానం చెబుతూ, కాకినాడలో నియ్యం, వరంగల్ జిల్లాలలో బ్లాకుమార్కెట్టులో అమ్ముతున్నట్టు తనకు తెలియదని చెప్పారు. శ్రీ సి. వి. కె. రావు కాకినాడ నుంచి ఎన్ని కయ్యారు.

అంతేగాక తాను అధికారులు సమాధానాన్ని ఎక్కువ సేపు నిస్తానని అంటూ, మంత్రి "కిలో నియ్యం నాలుగు రూపాయలకు అమ్ముతున్నారని నివేదికలు నేను నమ్మజాలను" అని ఎత్తిచూపారు.

ఆ దరకు కిలో అమ్ముతున్నారా లేక ఖండమా తాను ఖచ్చితంగా తెలుసుకోవలసి అన్నారు. అయితే సత్యము తాను చెప్పేందే సరిఅయినది అన్నారు.

అంతకుముందు, కాంగ్రెసు సభ్యుడు శ్రీ ఎం. వి. రాజారావు, ఇండిపెండెంటు సభ్యుడు శ్రీ టి. మారన్న అడిగిన ప్రశ్నకు సమాధానంగా, మంత్రి మైసూరు రాష్ట్రానికి దొంగతనంగా రవాణా చేస్తున్న మూడు లారీల ఆహార ధాన్యాలను పబ్లిక్‌వర్కర్ స్వాధీనం చేసుకొన్నట్టు చెప్పారు

అయితే అమిసను కొంచెం కొట్టారని, కేసు దర్యాప్తులో వున్నదని మంత్రి తెలియజేశారు.

దొంగ వ్యాపారం నిరోధానికి ప్రత్యేక పోలీసు వేస్తే నిరోధక శాఖ సమర్థమైన తర్వాత గైకొంటున్నదని దొంగ వ్యాపారం సంఘటనలను కనుగొనే ప్రజలు ప్రోత్సాహం ఇవ్వాలని యోచిస్తున్నామని కూడా ఆయన తెలియజేశారు.

ప్రస్తుతకాలంలో నీతి, నిజాయితీలు లోపించుతున్నందున, దొంగ వ్యాపారం నిరోధానికి అధికారులు అవధానాలతో ఒక సహిష్ణు ఏర్పాటు చేయాలని కాంగ్రెసు సభ్యుడు శ్రీ జి. వి. వెంకన్న మాలించారు.

ప్రభుత్వం ధాన్య నేకరణ జరపక, సరిహద్దు అవని ప్రాంతంలో అమ్ముకొనడానికి అనుమతించలేని కారణంగా, చిత్తూరు జిల్లా సరిహద్దు ప్రాంతంలోని ప్రజలు ఇబ్బందులకు గురిఅవుతున్నారని కమ్యూనిస్టు సభ్యుడు జి. శివయ్య ఏర్పాటు చేశారు.

అలాంటి ప్రాంతాలలోని ప్రజలు ప్రజలందరికీ ఆహారంకోసం బాధలకు గురికాకతప్పదని మంత్రి చెప్పారు.

గ్రామాలలో తక్కెడ కొరతను గురించి, అది పూర్తిగా లభించకపోవడం గురించి వచ్చిన ప్రశ్నలకు సమాధానమిస్తూ శ్రీ రాజు, సమితి అధ్యక్షులు, ఇతర స్థానిక నేతల సలహాలపై అందుబాటులో వున్న మెత్తాన్ని పంపిణీ చేయడానికి తహసీల్దారులకు అధికారమిచ్చినట్టు తెలియజేశారు.

సహకార సంఘాలు జరిపే కొన్నిచోట్ల గుత్త వ్యాపారంపై వచ్చిన ప్రశ్నకు సమాధానమిస్తూ మంత్రి సహకార సంఘాలు, ఎక్కువధరవున్న ఇతరరాష్ట్రాలకుకొన్నలను ఎగుమతి చేయడంద్వారా అధిక లాభాలను ఆర్జించినట్టు చెప్పారు.

మధ్య దళారులకు పడిలేకుండా తక్షణ కొన్ని ప్రభుత్వం చేపట్టాలని శ్రీ వావిలాల గోపాల కృష్ణయ్య సూచించారు.

ఈ సూచనను డాక్టర్ టి ఎన్ మూర్తి కూడా సమర్థించారు. ఈ విషయాన్ని పరిశీలిస్తానని మంత్రి హామీ నిచ్చారు.

దక్షిణ మధ్య రైల్వేలో గుడ్సు బండికి ప్రమాదం

డ్రైవర్, గార్డు, ఇద్దరు బ్రేకుమన్‌లకు కొద్ది గాయాలు

హైదరాబాద్, సెప్టెంబర్ 13— దక్షిణ మధ్య రైల్వే హుల్లీ దివిజన్‌కు చెందిన లోండా మార్కుగోవా మీటర్ గేజ్ సెక్షన్‌లో దుద్ సాగర్ స్టేషన్ వద్ద గుడ్సు రైలు ఇంజను ఏడు వాగన్లతో సహా పట్టాలు తప్పి నందున డ్రైవర్, గార్డు ఇద్దరు బ్రేకుమన్‌లకు కొద్దిగా గాయాలు తగిలాయి.

నిన్న మధ్యాహ్నం ఈ సంఘటన జరిగినట్టు దక్షిణ మధ్య రైల్వే పౌర సంబంధాల అధికారి చెప్పారు.

ఎర్రాళు తప్పిన రైలు వాగెన్లు ఒక టన్నెలు ముఖద్వారాన్ని మూసివేసినందున లోండా-మార్కుగోవా మధ్య రైలు ప్రయాణాలకు అంతరాయం కలిగింది దివిజనల్ సూపరింటెండెంటు తదితర అధికారులు దుర్ఘటన జరిగిన ప్రదేశానికి హుటాహుటిన వెళ్ళారు.

హుబ్లీనుంచి తక్షణమే ఒక బ్రేకడౌన్ స్పెషల్ ట్రైనును పంపించినట్టు తెలుస్తున్నది.

ఖమ్మంజిల్లాలో బావుల త్రవ్వకానికి అప్పులు

ఆరు సమితులకు పరిషత్తుచే 275 వేల రూపాయల కేటాయింపు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

ఖమ్మం, సెప్టెంబరు 13 — ఖమ్మం జిల్లాలోని కొండ జాతివారు పంచాయతీ సమితులయిన కొత్తగూడెం యిల్లెందు తిరుమలాయపాలెం. ఖమ్మం. కల్లూరు మధిరలకు సెలవుపుస్తకాలలో మొండి లోను, సబ్సిడీ ఎత్తకాలకు కింద 275 ఇరిగేషన్ బావులను త్రవ్వుకొనడానికి ఈ సంవత్సరంలో ఎత్తు. ద్వితీయ బాయిదాల కింద రెండు లక్షలు, రు 75 వేల రూపాయలను ఎరుపరా ఇటీవల పరిషత్తు సమావేశమయిన జిల్లా పరిషత్తు ఒకటవ స్థాయీ సంఘం తీర్మానించింది.

ఈ మొత్తాన్ని హైదరాబాదులో సహకార సంఘాల రిజిస్ట్రారు మంజూరు చేశారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టరు శ్రీ అమ్జద్ అలీఖాన్ అధ్యక్షత వహించారు జిల్లా పరిషత్తు అధ్యక్షులు శ్రీ కొండలరావు కూడా ఈ సందర్భంలో హాజరయ్యారు

1967 ఏప్రిల్ నుంచి జూలై నెలవరకు జిల్లాలో ఏ ప్రణాళిక ఎత్తకాలేదు స్థాయీ సంఘం పునఃపరిశీలించింది.

జిల్లాలో ఆహార పరిస్థితిని గురించి కలెక్టరు వివరిస్తూ, ఆహారధాన్యాలు, పండ్లదారులను జాలాలూ వారీగా కేటాయించగా తహశీల్దారులు పాటిని ఎంచారని పేర్కొన్నారు పండ్లదారు నెలవారీ కోటాను మూడు పేజీ కిలోగ్రాముల 1450 క్వింటాళ్ళను ప్రకటించగా తగ్గించినందున అయన ప్రకటించి తగ్గించినట్లు అయన సభ్యులకు తెలియజేశారు.

"విజయవాడ పత్రికలలో రాయలసీమ జిల్లాలలోని వార్తలే కనబడవు" అని మంత్రి అర్ వింగారు

రాయలసీమ జిల్లాలో పెద్ద భూస్వాములు సరిగా ఒక దినపత్రికను స్థాపించడం శ్రేయస్కరం అని కూడా శ్రీ కొండా లక్ష్మణ్ సూచించారు.

శ్రీశైలం వెళ్ళేకుకు పత్రికా సంపాదకుల రాక

మార్కాపురం సెప్టెంబరు 13— హైదరాబాదులో అఖిల భారత పత్రికా సంపాదకుల సంఘ సమావేశాలు ముగిసిన పిదప సంఘం అధ్యక్షులు "మిలాప్ సంపాదకులు నాయకత్వాన శ్రీశైలం, పాతాళగంగ శ్రీశైలక్షేత్రాలను సందర్శించారు. శ్రీశైలం ప్రాజెక్టు ఎడమ వైపున పాతాళగంగ సావరం పెండింగ్ ఇరిగేషన్ శ్రీ జి. రాజారావు కంట్రాక్టర్లు సంఘం అధ్యక్షులు శ్రీసి. సుబ్బారెడ్డి, లేబరు ఆఫీసర్ శ్రీ కె. నారాయణరావు ప్రతినిధుల స్వాగతమిచ్చారు.

తిరుపతి

తిరుపతి, సెప్టెంబరు 13— ప్రస్తుత ప్రజాసామ్య వ్యవస్థలో పత్రికలు నిర్భయంగా వ్యవహరించవలసిన పాత్ర బహు తరమైనదని సంపాదకుల బాధ్యతలు సామాన్యమైనవి కావు విశ్వ విధ్వంసకర వాణిగా పనిచేస్తున్న కిష్ట సమస్యలను ఎదుర్కొనవలసిన వస్తున్నది అని మిన్న ఇక్కడి ప్రాంతీయ మాత్రిక సమాచార శిల్పిందలో తమ గౌరవార్థం జరిగిన విందులో సంపాదకులు ప్రసంగిస్తూ అఖిలభారత వార్తా పత్రికా సంపాదకుల సంఘం ప్రధాన కార్యదర్శి పెసి ప్రసు అన్ ఇండియా ప్రధాన సంపాదకులు శ్రీ కె సుబ్రహ్మణ్యం అభిప్రాయపడ్డారు.

తిరుపతి విలాసయాత్రల ప్రధాన సంచాలకుడు శ్రీ రావు సూర్య నారాయణమూర్తి అఖిలభారత వార్తా పత్రికా సంపాదకుల సమావేశం ప్రతినిధులను స్థానిక పత్రికా విలేకరులకు పరిచయం చేశారు. ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ పౌరసంబంధాధికారి, సమాచారశాఖ అసిస్టెంటు డైరెక్టరు శ్రీ సి. నరసింహారెడ్డి ప్రభృతులు సమావేశంలో పాల్గొన్నారు.

చుట్టుల తయారీ పరిశ్రమ

సాధ్యమేనని గుంటూరు నాటుపొగాకు పరిరక్షణ సంఘం సభలో సూచన

గుంటూరు సెప్టెంబరు 13— అధునాతన పద్ధతులలో చుట్టల తయారీ పరిశ్రమను నెలకొల్పవలసినదిగా గుంటూరు జిల్లా నాటు పొగాకు బోర్డు వర్తక సంఘం పత్రికా సమావేశంలో మాట్లాడుతూ భారత వాణిజ్య మండలి కార్యదర్శి శ్రీ రామ నాథ సంకీర్తన సంఘం అధ్యక్షతన జరిగాయి.

విదేశాలలో ఈ విధమైన చుట్టల అమ్మకాలకు మంచి అవకాశాలు కలవని ఈ పరిశ్రమ స్థాపనకు ఎక్కువ ప్రోత్సాహం కూడా లభించగలదని ఆయన అన్నారు.

ఇటీవల జరిగిన ఈ సభకు శాసనసభ్యులు శ్రీ సత్యన్నారాయణ అంకమ్మ నాయుడు అధ్యక్షత వహించారు. సంఘం అధ్యక్షులు శ్రీ గూడపాటి వీరయ్యనాయుడు అతిథులకు స్వాగతం చెప్పారు.

కార్యదర్శి శ్రీ యార్లగడ్డ వెంకట రామారావు తమ వివేచనలో ఈ సంవత్సరం ఎగుమతి సంఘం కార్యదర్శి శ్రీ మల్లేశ్వరస్వామి ఆలయం ఎదుటగా పూర్వం పొగాకు వర్తకులు నిర్మించిన సత్రాన్ని పునరుద్ధరించవలసినట్లు తెలియజేశారు

శ్రీ అక్కరాజు సూర్యనారాయణ శర్మ కూడా ప్రసంగించినపిదప వక్త వైస్ రామారావు వందన సమర్పణం కావించారు.

ఖమ్మం జిల్లా కేంద్ర గ్రంథాలయోద్యోగులు

కొత్త కార్యవర్గం ఎన్నిక

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

ఖమ్మం, సెప్టెంబర్ 13— ఇటీవల జిల్లా కేంద్ర గ్రంథాలయోద్యోగుల సమావేశం జిల్లా కేంద్ర గ్రంథాలయ కార్యదర్శి శ్రీ కె నాగేశ్వరరావు అధ్యక్షతన జరిగినది.

గ్రంథాలయోద్యోగులకు ప్రస్తుత వేతనాలు లభ్యమవటం వర్తింపచేయనందున క్యాజువల్ పెండింగులను అధికం చేయవలసిన. జనరల్ ప్రొవిడెంటు ఫండు, పెన్షన్ అదికం సౌకర్యాలను కలుగచేయవలసిన వారి జీతభత్తెముల చెల్లింపుకు ప్రభుత్వం హామీ ఉండవలసిన కోరుతూ తీర్మానించారు.

సూతన సంవత్సరానికి సమావేశంలో ఈ కింద వారిని కార్యవర్గంగా ఎన్నుకొన్నారు: అధ్యక్షులు: శ్రీ కె నాగేశ్వరరావు. ఉపాధ్యక్షులు: శ్రీ వి. సోమేశ్వరరావు. కార్యదర్శి: శ్రీ మానిక్ చంద్. కోశాధికారి: శ్రీ కె ఎన్. కోటేశ్వరరావు. సభ్యులు: శ్రీ యుతులు వి వెంకటరామయ్య సి ఆర్ కోటేశ్వరరావు, సి. విశ్వేశ్వరరావు శ్రీమతి బి మల్లేశ్వరి.

ఆదివారం సెలవుదినాన్ని మార్చాలని విజ్ఞప్తి

విజయవాడ, సెప్టెంబర్ 13— విజయవాడ పట్టణ, ఎగారెడ్. సోడా వర్తకసంఘం కొత్త నిర్వాహకవర్గం శ్రీ తుమ్మల గాంధీ అధ్యక్షతన నిన్న సమావేశమై ఆదివారం నాడు కాక వారంలో ఏదో ఒకరోజు మూసివేసే పాత పద్ధతిని తుమ్మలూ పుంచాలని ప్రభుత్వాన్ని అభ్యర్థిస్తూ తీర్మానించారు.

రాష్ట్రంలో పత్రికా పాఠకుల సంఖ్య

పెరగవలెనని కర్నూలులో మంత్రి కొండా లక్ష్మణ్ వివరణ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

కర్నూలు, సెప్టెంబరు 13— "మన రాష్ట్రంలో పత్రికలు పదివేలకు పైగా సంఖ్య సంతృప్తికరంగా లేదు. ఈ సంఖ్య చాలా పెరగాలి అని రాష్ట్ర సమాచార శాఖ మంత్రి శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ ఇటీవల శుక్రవారం తెల్పారు. గ్రామ స్థాయిలో ప్రజలకు, ప్రభుత్వానికి పరస్పర సహకారాలు పుంజుకునే పంచే పత్రికలే అవసరం చేయాలన్న అయన చెప్పారు.

"విజయవాడ పత్రికలలో రాయలసీమ జిల్లాలలోని వార్తలే కనబడవు" అని మంత్రి అర్ వింగారు

రాయలసీమ జిల్లాలో పెద్ద భూస్వాములు కలసి ఒక దినపత్రికను స్థాపించడం శ్రేయస్కరం అని కూడా శ్రీ కొండా లక్ష్మణ్ సూచించారు.

శ్రీశైలం వెళ్ళేకుకు పత్రికా సంపాదకుల రాక

మార్కాపురం సెప్టెంబరు 13— హైదరాబాదులో అఖిల భారత పత్రికా సంపాదకుల సంఘ సమావేశాలు ముగిసిన పిదప సంఘం ప్రతినిధుల అధ్యక్షులు "మిలాప్ సంపాదకులు నాయకత్వాన శ్రీశైలం, పాతాళగంగ శ్రీశైలక్షేత్రాలను సందర్శించారు. శ్రీశైలం ప్రాజెక్టు ఎడమ వైపున పాతాళగంగ సావరం పెండింగ్ ఇరిగేషన్ శ్రీ జి. రాజారావు కంట్రాక్టర్లు సంఘం అధ్యక్షులు శ్రీసి. సుబ్బారెడ్డి, లేబరు ఆఫీసర్ శ్రీ కె. నారాయణరావు ప్రతినిధుల స్వాగతమిచ్చారు.

తిరుపతి

తిరుపతి, సెప్టెంబరు 13— ప్రస్తుత ప్రజాసామ్య వ్యవస్థలో పత్రికలు నిర్భయంగా వ్యవహరించవలసిన పాత్ర బహు తరమైనదని సంపాదకుల బాధ్యతలు సామాన్యమైనవి కావు విశ్వ విధ్వంసకర వాణిగా పనిచేస్తున్న కిష్ట సమస్యలను ఎదుర్కొనవలసిన వస్తున్నది అని మిన్న ఇక్కడి ప్రాంతీయ మాత్రిక సమాచార శిల్పిందలో తమ గౌరవార్థం జరిగిన తేనీటివిందు సందర్భంగా ప్రసంగిస్తూ అఖిలభారత వార్తా పత్రికా సంపాదకుల సంఘం ప్రధాన కార్యదర్శి పెసి ప్రసు అన్ ఇండియా ప్రధాన సంపాదకులు శ్రీ కె సుబ్రహ్మణ్యం అభిప్రాయపడ్డారు.

తిరుపతి విలాసయాత్రల ప్రధాన సంచాలకుడు శ్రీ రావు సూర్య నారాయణమూర్తి అఖిలభారత వార్తా పత్రికా సంపాదకుల సమావేశం ప్రతినిధులను స్థానిక పత్రికా విలేకరులకు పరిచయం చేశారు. ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ పౌరసంబంధాధికారి, సమాచారశాఖ అసిస్టెంటు డైరెక్టరు శ్రీ సి. నరసింహారెడ్డి ప్రభృతులు సమావేశంలో పాల్గొన్నారు.

విజయవాడలో శ్రీ కృష్ణజయంతి ఉత్సవాలు

విజయవాడ, సెప్టెంబరు 13— గత నెల 27వ తేదీనుంచి ఈ నెల మూడవ తేదీవరకు శ్రీ కృష్ణజయంతి ఉత్సవాలు కృష్ణాజిల్లా రైస్‌మిల్లర్స్ హాలులో శ్రీ రామ నామ సంకీర్తన సంఘం ఆధ్వర్యాన జరిగాయి.

ఉత్తమ అభిరుచులకు అనువుగా గ్రంథాలయాలు

చీరాల రామమోహన్ లైబ్రరీ ద్వితీయ వార్షికోత్సవంలో ప్రముఖుల విజ్ఞప్తి

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

చీరాల, సెప్టెంబరు 13— ఉత్తమమైన అభిరుచులకు ప్రోదిచేసేవిగా గ్రంథాలయాలను నిర్వహించవలెనని మొన్న ఇక్కడ జరిగిన రామమోహన లైబ్రరీ ద్వితీయ వార్షికోత్సవం సభలో ప్రముఖులు విజ్ఞప్తి చేశారు.

"పిల్లల సంస్కృతులకు, వివిధ అభిరుచులకు అనువైన గ్రంథాలను అందివ్వగలిగిననాడే గ్రంథాలయాలు అభివృద్ధి పొందినట్టే అనుకోవలసి వస్తుంది" అని సభకు అధ్యక్షత వహించిన చీరాల కాలేజీ ప్రిన్సిపాల్ శ్రీ పి జగదీశ్వరరావు తమ అభిప్రాయాన్ని వ్యక్తపరచారు

కీర్తి శేషులు శ్రీ పిళ్ళా శెట్టి శేషారామయ్య 67 సంవత్సరాల క్రితం చీరాల పేరాలకు కేంద్రస్థానంలో స్థాపించిన గ్రంథాలయం సమాజం దినదినాభివృద్ధి చెందుతూ సౌకర్యభావనాలను నిర్మించుకుని, రాందేళ్ళ కిషోరం రామమోహన్ రాయ్ పేరుతో గ్రంథాలయాన్ని ప్రారంభించింది

ప్రార్థన సమాజం అధ్యక్షులు. కానన మండలిసభ్యులు శ్రీ అక్కల కొటయ్య అతిథులకు స్వాగతం చెబుతూ ప్రార్థన సమాజం నాగిస్తున్న కృషిని వివరించారు.

గాంధీ మిషన్ సభ్యులు శ్రీ తల్లా వెంకట ప్రకాశరాయుడు గ్రంథాలయంలో శ్రీ వీరాస్వామయ్య పొట్టలను ఆవిష్కరించి సభను ప్రారంభిస్తూ వ్యక్తి జీవితాన పికాసాలను గ్రంథాలయాలు ఏ విధంగా తోడ్పడగలవో వివరించారు.

ప్రజల అభిరుచులు, అలవాట్లు మారిపోయి గ్రంథాలయ పదవడం తగ్గిపోవడం ఎక్కువ అయిన తమవిచారాన్ని వ్యక్తపరచారు.

"తెలుగులెంక" శ్రీ తుమ్మల సీతారామమూర్తి ప్రసంగిస్తూ కళ్ళుంటే అదిరణ, అభిమానం తగ్గిపోయినదని. స్వతంత్రాయి సిద్ధం వ్రాసేవారు కూడా అడుదెబోతున్నారని అన్నారు. అయన తమ స్వీయకవితను పఠించారు.

సభలో శ్రీయుతులు బొడ్డు పిచ్చయ్య పోతయ్య మండ్ర వెంకటప్పయ్య, అడుసుమల్లి శ్రీనివాసరావు కూడా ప్రసంగించారు.

అంతకు ముందు గ్రంథాలయ సంఘం వారు శ్రీమతి యారగడ్డ అన్నపూర్ణాంబ పక్షాన బాలికల కళాశాల విద్యార్థినులకు "రామమోహన్ రాయ్ — స్త్రీజనోద్ధారకుడు" అనే వివరణ గురించి నిర్వహించిన వ్యాసరచన పోటీలలో ఉత్తములుగా ఎన్నికైన అయిదుగురికి కళాశాల ప్రిన్సిపాల్ శ్రీమతి గ్రహాడ్ బహుమతులు ఎంచారు.

ప్రార్థన సమాజం కార్యదర్శి శ్రీ కార్యం వూడి వెంకట సుబ్బయ్య నివేదికను సమర్పించారు.

అంతకుముందు రోజు సాయంత్రం శ్రీ తల్లా ప్రగడ ప్రకాశరాయుడు అధ్యక్షతన సంస్కృతి సభ జరిగింది. శ్రీ తుమ్మల సీతారామమూర్తి, మరికొందరు కవులు సభలో పాల్గొని తమ స్వీయకవితలు గానం చేశారు.

జాలరుల సహకార పరిశ్రమ సంఘ శాఖ

అచ్చంపేటలో మంత్రి శ్రీ తోట రామస్వామిచే ప్రారంభోత్సవం

బన్సవాడ, సెప్టెంబరు 13— అచ్చంపేటపద్ద నిజాం సాగర్ ఫిషర్మెన్ సహకార మార్కెటింగు సొసైటికి చెందిన ప్రాంతీయ స్టోర్సుకు పంచాయతీరాజ్, మత్స్యశాఖ మంత్రి శ్రీ తోట రామస్వామి ఒకటవ తేదిన ప్రారంభోత్సవం చేశారు ఈ సందర్భంలో జరిగిన నిజామాబాద్ జిల్లా సభకు కలెక్టరు శ్రీ టి ఎల్ కంకర్ అధ్యక్షత వహించారు.

సొసైటి పనిచేస్తున్న తీరును గురించి ఫిషరీస్ ఆఫీసరు శ్రీ డి వి. మూర్తి ఒక పదివేకన సమర్పించారు.

ఫిషరీస్ ఇన్‌స్పెక్టరు శ్రీ జ్ఞాన మూర్తి స్వాగత ఉపన్యాసాన్ని సమర్పించారు.

సొసైటి సభ్యులు తమకు ఎక్కడ కొన్న చేపలనుంచి మార్కెటింగ్ సొసైటీ ద్వారా మూడుతమ ఏ వాలని ఏ సెంటు డైరెక్టరు శ్రీ బి రామ మోహనరావు కోరారు ఫిషరీస్ డిపోకి అమ్మే చేపలకు ధరను పెంచి నిషయాలను గురించి పరిశీలిస్తామని అయన మాట ఇచ్చారు.

సొసైటి పనిచేస్తున్న తీరును మంత్రి రామస్వామి అభినందించారు. పంచవర్ష రంలో గిరిజన పరిమితిలో చేపలను అమ్మిన సొసైటి సభ్యులకు బహుమతులను మంత్రి పంచారు. హైదరాబాద్ సెంట్రల్ ఫిషరీస్ సహకార సంఘంలో నగా ఇచ్చిన రు 2500 చెక్కును మంత్రి సొసైటీకి సమర్పించారు.

అచ్చంపేట సర్పంచి మంత్రికి ఒక మెమొరాండాన్ని సమర్పించారు. అచ్చంపేటలో జేపల్లిల మధ్యగిల వంతెనను మరమ్మతు చేయించవలసిందిగా అయిన విజ్ఞప్తి చేశారు.

సొసైటి పనిచేస్తున్న తీరును కలెక్టరు శ్రీ టి. ఎల్ శంకర్ తనిఖీ చేస్తూ కంటోర్ వస్తువులను సక్రమం చేయడానికి మాట ఇచ్చారు.

ఫిషరీస్ డైరెక్టోరేట్ పరిపాలనాధికారి శ్రీ రాజగోపాలనాయుడు వందన సమర్పణ చేశారు.

కోనసీమ ప్రజలకోసం పుష్కరాలకు ప్రత్యేక బస్సులు

అంబాజీపేట, సెప్టెంబరు 13— రాజమండ్రిలో జరుగుతున్న పుష్కర మహోత్సవాలలో కోనసీమ ప్రజలు పాల్గొనడానికి వీలుగా. రోడ్డు ట్రాన్స్‌పోర్టు అథారిటీ వారు కోనసీమలోని అన్ని ముఖ్య కేంద్రాలనుంచి పరుగు రాజమండ్రికి బస్సులను ఏర్పాటు చేశారు. ప్రస్తుతం "గౌతమి పై పడ్డిలిన వంతెన మీదుగా పవిత్రరాల యాత్రికులు రాజమండ్రి చేరుకోవచ్చు.

పశ్చిమేట్ పలి రేవు, రంగోలు, గన్నవరం ముమర్కు, ఎలమంచిలి, అమలాపురం కేంద్రాలనుంచి. అంబాజీపేట మీదుగా రాజమండ్రికి పది అదనపు బస్సులను, ఇవికాక, వివిధ మార్గాలలో కల 45 బస్సులను కూడా రాజమండ్రి వెళ్ళడానికి అనుమతిచ్చినట్లు అధికారులు చెప్పారు.

రాజోలు తాలూకా పోసవల్లి, వద్దకల "వశిష్ఠ" నది వద్ద జరిగే పుష్కరాలలోను పాల్గొనడానికి వీలుగా యాత్రికుల సౌకర్యంకోసం బస్సులు అదనపుట్రిప్పులు మంజూరు చేశారు. ఇవికాక, రాజమండ్రి నుంచి వెనుగా తిరుగు ప్రయాణం వంతెనవరకు కూడ ఎత్తిపోతా దారిజిల్లా వారి సౌకర్యార్థం బస్సులను వేశారు.

రాజమండ్రిలో డాక్టరు జి. రాజారావు చతుర్థ వర్ధంతి

రాజమండ్రి సెప్టెంబరు 13— స్థానిక కృష్ణారావుపేట యువజన సంఘం ఆధ్వర్యాన శ్రీ వీరేశలింగం జ్ఞాన గ్రంథాలయం హాలులో ఎలమిదవ తేదీన డాక్టరు జి. రాజారావు "సంస్మరణ సభ" జరిగింది సభకు వీరేశలింగం హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు శ్రీ మారిశెట్ట నాగేశ్వరరావు అధ్యక్షత వహించారు యువజన సంఘం గౌరవ అధ్యక్షులు, శ్రీ కొట్టాపు లక్ష్మణస్వామి స్వాగతం చెప్పారు.

ఆంధ్ర నాటకరంగం అభ్యున్నతికి డాక్టరు రాజారావు చేసిన కృషిని ప్రస్తుతిస్తూ శ్రీయుతులు శ్రీపాద సుబ్రహ్మణ్యం. కుమార్తి, సి. వి వీరాదారి. "రామాబా" పెద్దిరెడ్డి ముత్యాలు ప్రభృతులు ప్రసంగించారు. కార్యదర్శి శ్రీ గుడి అప్పారావు వందనసమర్పణతో సంస్మరణ సభ ముగిసింది

డాక్టరు గరికపాటి రాజారావు పేర రాజమండ్రి పురపాలక సంఘంవారు వెంటనే "బహిరంగ నాటక ప్రదర్శనశాల"ను నిర్మించవలసిన. ప్రస్తుతం గోదావరిపుష్కరం ఎగ్జిబిషన్‌లో డాక్టర్ రాజారావు పేర నిర్మించిన తాత్కాలిక "నాటకశాల"ను శాశ్వతంగా తీర్చి దిద్దవలెనని కోరుతూ తీర్మానించారు.

పంచాయతీల వివిధ సమస్యలు

ప్రభుత్వం దృష్టికి తేవడానికి కృష్ణాజిల్లా పంచాయతీరాజ్ పరిషత్తుచే ఉపసంఘం ఏర్పాటు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

బందరు సెప్టెంబర్ 13— కృష్ణాజిల్లా పంచాయతీ రాజ్ మండలి పక్షాన మహాసభ అవనిగడ్డ పంచాయతీ సమితి కార్యాలయంలో మండలి ప్రెసిడెంటు ఎస్. వి. ఆర్ జి. నరసింహారావు అధ్యక్షతన ఇటీవల జరిగినది.

సభాధ్యక్షులు శ్రీ ఎస్. వి. ఆర్. జి నరసింహారావు ప్రసంగిస్తూ సమితి, పంచాయతీ అధ్యక్షులను ప్రత్యక్షంగా ప్రతి ఓటరు ఎన్నుకునే పద్ధతి ప్రవేశ పెట్టవలసిన్ అని. ఎం.పి.టి.ఎ ఎం.పి.టి ఎన్నికలవలె బాటిని. నిర్వహించవలెనని ప్రభుత్వాన్ని కోరాలని సూచించారు.

పంచాయతీలకు ఎన్నికలు లేకుండా సభ్యులను నామినేట చేస్తే ఎద్దాని ఆవలంబించవలెనని, వెనుకబడ వర్గాలు ప్రస్తుత ఎదకని అనుసరించి బొతికంగా కనిపించేలవని, అవిశ్వాస తీర్మానాలకు అవకాశాలు కల్పించకుండా నిర్వహించ వలెనని, ఉద్యోగాలను ప్రత్యేక ప్రతిపత్తిగా నిర్ణయించి పరిష్కరించ, సమితులనుంచి తీసివేస్తే పంచాయతీలు అభివృద్ధి చెందుతాయని శ్రీయుతులు కలవాల సూర్య ప్రకాశరావు పుంటూరు, ఈ మధ్య వీరరాఘవరావు మట్ల వీరయ్య, వాసిరెడ్డి సత్యనారాయణప్రసాద్, అన్నపరెడ్డి సత్యనారాయణ. వి వి. కృష్ణారావు ప్రభృతులు తమ అభిప్రాయాలను వివరించారు

సమితులకు బంజరు భూముల లెక్కలను పన్నుగించారు కాని అ భూములు ఎక్కడ వున్నాయో మాత్రం గ్రామాధికారులు చూపడం లేదని సభ్యులందరు తీవ్రంగా అందోళనను వ్యక్తపరచారు

ఏ చాయతీలు, సమితులు, పరిషత్తు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్ళి, పరిష్కార మార్గాలు అన్వేషించేందుకు కృష్ణాజిల్లా పంచాయతీ రాజ్యపరిషత్తు అధ్యక్షులు శ్రీయుతులు ఎస్. వి. ఆర్. జి నరసింహారావు, పుంటా కృష్ణమూర్తి, కలవాల సూర్య ప్రకాశరావు, దుగ్గిరాల త్రివిక్రమరావు, ఈమని వీర రాఘవ పు గుడుపాడ వెంకటేశ్వరరావు, నండూరి సీతారామ, కొలిపావన వీరరాఘవయ్య, కుమ్మల వెంకటరత్నం గార్లతో ఒక కార్యావరణ సంఘాన్ని నియమించారు ఈ సంఘానికి శ్రీ వాసిరెడ్డి సత్యనారాయణ ప్రసాద్ కన్వీనరుగా వ్యవహరిస్తారు.

ఈ సందర్భంగా మత్స్యపరిశ్రమ, సమాచార, పౌరసంబంధాలు, కుటుంబనియంత్రణ, ఎక్కువాదాయపన్ను వ్యవసాయం. సహకారం శ్రీ సంజీవయ్యగారు అందజేయగా శాఖలవారు ప్రదర్శనలను ఏర్పాటుచేశారు. వేలాది ప్రజలు వీటిని తిలకించారు.

కర్నూలు జిల్లాలో కుటుంబనియంత్రణ పక్షోత్సవం

16 నుంచి 30వ తేదీవరకు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

కర్నూలు, సెప్టెంబరు 13— కర్నూలు జిల్లాలో 16వ తేదీనుంచి 30వ తేదీవరకు జరిగే కుటుంబ నియంత్రణ పక్షోత్సవాలను నిర్వహించేందుకు కొవలసిన అన్నిరకాల రాష్ట్ర ప్రభుత్వం రెండువేల అయిదు వందల రూపాయలను మంజూరు చేసినట్లు జిల్లా వైద్య కుటుంబ నియంత్రణ శాఖాధికారి డి. మహాంతి తెలియజేశారు. కర్నూలు జిల్లాలోని నెమ్మకలపిన గ్రామీణ ప్రాంతాలలో కుటుంబ నియంత్రణ పక్షకాలను ప్రచారం చేయడమే ఈ పక్షోత్సవాల ఉద్దేశ్యమని మహాంతి అన్నారు.

17 వందలయిన సమితులు, 27 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలతోపాటు నాణిక వైద్య శాఖలనుంచి వైద్య ఉద్యోగులు ఈ పక్షోత్సవాలలో పాల్గొంటారు. ప్రతి సమితిలోను వందమంది స్త్రీలకు స్టెరిలైజేషన్‌లను, 250 మందికి లూపులను అమర్చాలనేది లక్ష్యాన్ని నిర్ణయించారు నంది కొట్కూరు, ఎమ్మిగనూరు సమితులలో ఈ ఎనారాన్ని ఎక్కువగా జరిపి 250 మందికి స్టెరిలైజేషన్‌లను, వెయ్యి మందికి లూపులను అమర్చడానికి ఆ రెండు సమితులను ఎనుకున్నారు

విజయవాడలో గౌడియ మఠాధిపతి

విజయవాడ, సెప్టెంబరు 13— గౌడియ మఠాధిపతి శ్రీ త్రిదండి గోస్వామి మహారాజ్ సెప్టెంబరు 9వ తేదీన విజయవాడ వచ్చిన సందర్భంలో ఆయనకు రైలు స్టేషన్‌లో శ్రీ కన్యకాపరమేశ్వరి సత్రం విద్యాహితులు శ్రీయుతులు గంధి లక్ష్మణస్వామి, బయ్యన వీరరాఘవరావు ఎర్రగుంట స్వాగతమిచ్చారు. ఆ రోజున ఆయన శ్రీ కన్యకా పరమేశ్వరి సత్రంలో ఏర్పాటు చేసిన వివిధ కార్యక్రమాలలో పాల్గొన్నారు

10వ తేదీ ఉదయం ఆయన గోదావరి పుష్కరాల సందర్భంలో కొవ్వూరు వెళ్ళారు. ఆయనకు శ్రీ బయ్యన వీరరాఘవరావు వీడ్కోలు నివ్వారు.

లాభదాయకం, అధునాతనం అయిన చిన్నతరహా కుటీర పరిశ్రమ

కొద్ది పెట్టుబడితో ప్రారంభించండి.

కొద్ది పెట్టుబడితో వ్యాపారికంగానూ, సహాయ పరిశ్రమగానూ, లాభదాయకమైన పరిశ్రమ ప్రారంభించ దలచుకున్నవారు "అధునాతన కుటీరపరిశ్రమలు" అన్న తెలుగు గ్రంథాన్ని (రెండవ ముద్రణ) చదవండి. లాభదాయకమైన లాభ పరిశ్రమలు, ముడి పదార్థాలు దొరుకుతోట్లు, యంత్రాలను వాయిదాల పద్ధతిని తెప్పించుకోవడం లాభపరిశ్రమలకు ప్రభుత్వ సహాయం వగైరా ఎన్నో విషయాలు దీనిలో ఉన్నాయి 960 పుటలు. 350 బొమ్మలు. గుడ్డబైండ్. ప్రతి ధర రు 15.50: తపాలాఖర్చు రు 2.00 ఇతర ప్రదేశాలు ఇంగ్లీషు. మరాఠీ రూ. 15.50 హిందీ రూ 16.00. గుజరాతి. మళయాళం, తమిళం, కన్నడం రు. 13.00. COTTAGE INDUSTRY (AJN-38)
P. B. 1202 behind Recruting Office Near Red fort.
Jamuna Road. DELHI-6 Telephone: 262835

పల్లెలు-బస్తీలు

కొటావులపల్లి : ఇటీవల ఇక్కడి శ్రీ యేలేటి పెదవీరన్న స్మారక వాచనము స్థానిక పాఠశాలలో పారిపత్య సంఘానికి గౌతమి కాకిల" శ్రీ వేదుల సత్యనారాయణ శాస్త్రి ప్రారంభోత్సవం చేశారు. సభకు పెద్దాపురం డివ్యూటి కలెక్టరు శ్రీ ఎస్ ఆర్. నరసింగరావు అధ్యక్షత వహించారు. శ్రీయుతులు ఎస్ వి. వి. యు శాస్త్రి. బుద్ధవరపు వెంకటరత్నం. ఇసుక ఎల్లి పీళ్ళుదొరావు ప్రసంగించారు. విద్యాశాఖాధ్యాయులు శ్రీ యలమంచిలి శేషగిరి తొలుత స్వాగతం పలికారు శ్రీ వడుగూ శేషావతారం స్వాగతించారు. శ్రీ యడిపల్లి పూర్ణయ్య కృతజ్ఞత చివరిలో వందన సమర్పణం చేశారు.

పూలపల్లి : నరసాపురం తాలూకా పూలపల్లి యువకులు శ్రీ కొలకలూరి వెంకటేశ్వరరావు అధ్యక్షతన ఇటీవల సంఘంగా ఏర్పడి శ్రీ వెంకటేశ్వర యువజన యూత్ అని నామకరణం చేశారు యూత్ యన్‌కు ప్రెసిడెంటుగా శ్రీ పిడుదు కొండ నరసింహారావు. వైస్ ప్రెసిడెంటుగా శ్రీగుంటాకులపిరావు కార్యదర్శిగా శ్రీ పల్లేడి పెదరామారావు. సహాయకార్యదర్శిగా శ్రీ గంటా పెద వెంకటేశ్వర్లు. ట్రెజరరిగా శ్రీ చలసత్యనారాయణమూర్తిని మరి ఎనమండుగురు సభ్యులతో కమిటీ ఎన్నుకొన్నారు.

సమితెవపల్లి : మహేంద్ర సంఘం 17వ వార్షికోత్సవం ఇటీవల శ్రీరామ మందిరం ఆవరణలో శ్రీ బందా వీరయ్య అధ్యక్షతన జరిగినది సంఘం పురోభివృద్ధిని గురించి ఎలుపుడు పుస్తకసంచాలు మూడవ సంవత్సరానికి ఈ కిందివారిని సంఘం కార్యనిర్వాహక వర్గానికి శ్రీ మహేంద్ర సంఘం శ్రీరాం మందిరానికి ప్రసిడెంటుగాను ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు: అధ్యక్షులు: శ్రీ తుమ్మల పేద య్య, ఉపాధ్యక్షులు: శ్రీ బందా సుబ్బారావు, సెక్రటరీ: శ్రీ పాకోట భావనారాయణ. సభ్యులు: శ్రీయుతులు తుమ్మల రామలింగం. తుమ్మల సుబ్బారావు జొరిగే రామయ్య. బందా వెంకటేశ్వరు. బందా రామయ్య. బందా కృష్ణమూర్తి. బందా కృష్ణమూర్తి. జొరిగే కృష్ణమూర్తి. జొరిగే కాశయ్య.

గోపాలపురం : జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో ఇటీవల ఉపాధ్యాయ సంఘం దినోత్సవం జరిగినది. పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ ఆకెళ్ళ సూర్యనారాయణ పాఠశాలపుస్తకరణ పేర్కొన్నారు. సభకు మోడేకుర్రు సహ స్కృత కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ రాజీ నరసంహాచార్యులు అధ్యక్షత వహించారు.

పాలకొల్లు : స్థానిక వి ఆర్ ఎం. వి. ముదివేసులి హైస్కూలు ఉపాధ్యాయులు శ్రీ ఎం ఎ. శివకుమార శాస్త్రి అధ్యక్షతలో ఉపాధ్యాయ దినోత్సవం. శ్రీ రాధాకృష్ణ పండితుని జన్మదినోత్సవం మనంగా జరుపుకున్నారు. శ్రీ మాతళ్ళ శ్రీ రామ చంద్ర మూర్తి. శ్రీ మారిశెట్టి రామనాథం తదితరులు ప్రసంగించారు. శ్రీ పట్టల సూర్యప్రకాశరావు స్వీయకవితా గానం చేశారు.

విద్యార్థి ఆత్మహత్య

బందరు, సెప్టెంబరు 13— మచిలీపట్నం పరిధిలో తుమ్మి పేటా గ్రామానికి చెందిన కట్టిపల్లి వెంకటేశ్వర్లు అనే 16 సంవత్సరాల యువకుడు స్థానిక ఆంధ్ర జాతీయ కళాశాలకు బందరు వచ్చి స్థానిక బుద్ధుడు పేటలో ఒక గది అద్దెకు తీసుకుని

రాజమండ్రిలో గోదావరి పుష్కరాలు

రెండురోజులలో 75 వేలమంది స్నానాలు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

రాజమండ్రి సెప్టెంబర్ 13—గోదావరి నదిలో 10 11 తేదీలలో 75 వేలమంది యాత్రికులు స్నానాలు చేశారని పోలీసు సూపరింటెండెంట్ శ్రీ కె ఎ. భారాయణస్వామి పత్రికా విలేకరులకు తెలియజేశారు.

పుష్కరాలకు పెద్దఎత్తున పోలీసు బందోబస్తు ఏర్పాట్లను చేసినట్లు ఆయన తెలిపారు. మూడువేల మంది పోలీసు కానిస్టేబుల్స్ 500 మంది అధికారులు ఈ బందోబస్తు ఏర్పాట్లలో పని చేస్తున్నారు

పుష్కరం ఏర్పాట్లు కమిత్తం రాజమండ్రి పౌరులు లక్ష రూపాయల మేరకు విరాళాలు ఇచ్చారని కలెక్టర్ శ్రీ పి. ఎస్. కృష్ణన్ తెలిపారు.

కోటిలింగాలు, తుందా వంశాల ధర్మకర్తలు ప్రతిరోజూ వెయ్యిమంది యాత్రికులకు అన్నప్రసాదం ఉచితంగా భోజనాలు పెడుతున్నారు.

దక్షిణ మధ్య రైల్వేలోని ఆపరేటింగ్ సూపరింటెండెంట్ రాజమండ్రి కొవ్వూరు స్టేషన్లను చూచి ఏర్పాట్లను తనిఖీ చేశారు.

ఏర్పాట్లను తనిఖీ చేయడానికి రాజమండ్రిలో స్పెషల్ ఆఫీసరును నియమించారు. ఈ సీజన్‌లో 24 గంటలు 87 బుకింగ్ కౌంటర్లు పనిచేస్తున్నాయి. స్టాండింగ్ రైడ్‌లను నియమించారు స్టేషన్‌లకు వెడుతూ కూడా ఎంక్వయిరీ ఆఫీసులను ఏర్పాటు చేశారు.

రైళ్ళ రాకపోకలను గురించి ప్రకటన చేయడానికి లౌడ్ స్పీకర్ ఏర్పాట్లు చేశారు.

గోదావరి స్టేషన్ వద్ద ఎనిమిదివరకలతో అత్యాధునిక రైల్వే అనువత్తి పని చేస్తున్నది స్టేషన్ ఆవరణలను పరిశుద్ధంగా వుంచడానికి ఏర్పాట్లు జరిగాయి.

యాత్రికులు రద్దీని తట్టుకోవడానికి 800 మంది రైల్వే సిబ్బందిని. అదనంగా రైల్వే శాఖలో సిబ్బందిని ఏర్పాటు చేశారు. పంచినట్టు పారిస్ వార్త.

హైదరాబాద్‌లో అఖిలభారత వెనుకబడిన తరగతుల వార్షిక సభకు ప్రారంభోత్సవం చేస్తున్న ఉపరాష్ట్రపతి శ్రీ వి. వి. గిరి

చట్ట వ్యతిరేక చర్యల నిరోధం బిల్లు

అభిప్రాయ సేకరణకు పార్లమెంటు సంయుక్త కమిటీ నిర్ణయం

న్యూఢిల్లీ, సెప్టెంబరు 13— చట్ట వ్యతిరేక చర్యల నిరోధక బిల్లుపై పార్లమెంటు సంయుక్త కమిటీ ఒక్క తొలిమారుగా సమావేశమైనప్పుడు ప్రజా సంస్థలు, వ్యక్తుల నుంచి ఈ బిల్లుపై అభిప్రాయాలను ఆహ్వానించింది. ఈ కమిటీకి సమర్పించే ఒకొక్క మెమొరాండం 55 ప్రతులను లేక పక్ష పైకేరియెట్ కాగ దర్శికి ఈనెల 29వ తేదీలోగా ఎంపాలని ఒక పత్రికా ప్రకటనలో కోరబడింది.

"దౌర్జన్యధోరణులను అరికట్టనిచో దేశ సమైక్యానికి ముప్పు"

-శ్రీ జయప్రకాశ్ హెచ్చరిక

పాట్నా, సెప్టెంబర్ 13— హింసాత్మక పద్ధతిలో జాతీయ సమస్యలను పరిష్కరించడానికి అనుసరిస్తున్న విధానాన్ని వెంటనే నిరోధించని పక్షంలో, జాతీయ విచ్ఛిత్తి ప్రమాదాన్ని సులభంగా నిర్మూలించజాలమని సర్వోదయ నాయకుడు శ్రీ జయప్రకాశ్ నారాయణ్ హెచ్చరించారు.

రాంచి కల్లోలం వెనుక ప్రత్యక్షంగా కానవచ్చేది ఉర్దూ సమస్య అని, అక్కడ సంఘర్షణలకు తలపడినవారు హిందూ, ముస్లిములని శ్రీ నారాయణ్ నిన్న ఇక్కడ వెలువరించిన ఒక ప్రకటనలో వివరించారు.

కొన్నేళ్ళక్రితం బెంగాలీభాషా సమస్యపై అస్సాంలో, అస్సాంహిందువులు. బెంగాల్ హిందువులు కలహాలకి తలపడినవలితంగా, 40 వేలమంది బెంగాలీలు పశ్చిమబెంగాల్‌కు పారిపోవలసివచ్చిందని ఆయనవివరించారు.

గత జనరల్ ఎన్నికలకు ముందు తమిళనాడులో తీవ్రమైన హిందీ వ్యతిరేక సంఘర్షణలు జరిగాయని. ఉత్తరాదివారిపై ఏర్పడిన తీవ్ర అభిప్రాయాలు ఇంకా సడలిపోలేదని కొన్నేళ్ళుగా కలకత్తాలో బెంగాలీ యేతరులకు వ్యతిరేకత ఏర్పడుతున్నదని, త్యల్ప సంఘటనలైనా కల్లోలం చెలరేగవచ్చునని ఆయన అన్నారు.

బెంగాలీ వ్యతిరేక భావాలు పెచు మీరిన ప్రాంతాలు బీహార్‌లో కూడా కలవని సర్వోదయ నాయకుడు వివరించారు.

పంజాబీ,సూబా సమస్యపై హిందువులు, సిక్కులు; హిందువులు - హిందువులు వరస్పరం కలహించుకొని దుకాణాలను తగులబెట్టుకొనడం వరకు పోయిందని ఆయన అన్నారు.

బొంబాయి నగరంలో తమకు భద్రత లోపం పెచ్చుపెరుగుతున్నదని దక్షిణాది వారు ఫిర్యాదు చేస్తున్నారని అన్నారు.

హింసాయుతమైన బంద్‌లు, ఘెరావ్‌లు నక్సల్‌బారీలు ఇంతవరకు సంభవించగా, "వేలాది నక్సల్‌బారీలు" ఉద్భవించే ప్రమాదంకూడా కలదని సర్వోదయ నాయకుడు హెచ్చరించారు.

లఘు పరిశ్రమలకు ప్రత్యేకంగా ప్రోత్సాహం

దేశంలోని లఘుపరిశ్రమలకు తోడ్పడడానికి ప్రత్యేక ఆర్థిక సహాయ సంస్థను ఏర్పరచే విషయం ప్రభుత్వం ఆలోచిస్తున్నదని కేంద్ర పారిశ్రామికాభివృద్ధి మంత్రి ఫక్రుద్దీన్ అలీ అహ్మద్ నిన్న ఇక్కడ తెలిపారు.

బొంబాయి, సెప్టెంబర్ 13—

ఇంజనీరింగ్ పరిశ్రమలో ఏర్పడిన ఉత్పత్తి మాంద్యం గురించి బొంబాయిలో ఆ పరిశ్రమ ప్రతినిధులతో రెండు గంటలు చర్చించిన పిదప శ్రీ ఫకరుద్దీన్ అలీ అహ్మద్ పై సమాచారాన్ని తెలిపారు ఆర్థిక సహాయం విషయంలో లఘుపరిశ్రమల అవసరాలను ప్రత్యేకంగా పరిగణించవలసి ఉంటుందని ఆయన అన్నారు.

ఇంజనీరింగ్ పరిశ్రమల ప్రతినిధులతో తాము కూలంకషంగా ఆ పరిశ్రమ ఎదుర్కొన్న ఇబ్బందులను చర్చించి. అవగాహన చేసుకొగలిగామని కేంద్ర పారిశ్రామిక అభివృద్ధి మంత్రి సూచించారు అఖిల భారత స్థాయిలో ఆ ఇబ్బందులను పరిష్కరించాలని పారిశ్రామికాభివృద్ధి ఏవిధంగాను కుంటుపడకుండా చూడాలని ఆయన అన్నారు

ప్రభుత్వ శక్తికి మించి ప్రపంచ ఇబ్బందులు ఏర్పడినవని, దేశంలో ఏర్పడిన దుర్భిక్ష పరిస్థితివల్ల కొన్ని అభివృద్ధి పనులను ఆపివేయవలసి వచ్చిందని శ్రీ అలీ అహ్మద్ పేర్కొన్నారు. విదేశీ మారకద్రవ్యం కొరతవల్ల తల్లడిల్లుతున్న ఇబ్బందులను అధిగమించడం ఉత్పత్తి మాంద్యం తొలగింపుకు కొత్త పథకాలను కనుగొనాలని, నాణ్యమైన వస్తువులను ఉత్పత్తిచేసి మార్కెట్‌లో పోటీకి తట్టుకొనాలని కోరారు.

స్వదేశంలో ఉత్పత్తి కాగల వస్తువులను విదేశాలనుంచి దిగుమతి చేసుకొనడాన్ని ఆపివేయడం పారిశ్రామికాభివృద్ధి నూతన పథకాలు వచ్చేంతవరకు ఇప్పటి పరకాలం దిగుమతికి ఈవరకటి పెన్సులు జారీచేసినదోవానివిధంగా సంహరించుటకు ఆదేశించాడని శ్రీ అలీ అహ్మద్ తెలిపారు.

స్వదేశంలోనే తయారు చేయగలిగే చేనలువస్తే మరిన్నిటిని దిగుమతి చేసుకుంటున్నామనే ఫిర్యాదుపై ఆయన ఆ విధంగా ఉత్తరాలతో తాము పరిశీలిస్తామని. ఇకనుంచి అటువంటి దిగుమతి జరగరాదని నిర్ణయించడ్డ విధి అయిన తెలిపారు. పరిశ్రమలకు రవాణా సౌకర్యాలను పెంపొందించే నిమిత్తం అదనంగా 16 వేల వాగనుకు రైల్వే మంత్రిత్వశాఖ అర్థరు ఇచ్చిందని కేంద్ర పారిశ్రామిక అభివృద్ధి మంత్రి సూచించాడు.

సీడ్స్ కార్పొరేషన్ కార్యకలాపాల విస్తరణ

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 13— రైతులకు ఇంకా ఎక్కువ పేవ జేయాలనే దృష్టితో విత్తనాలను శుద్ధిచేయడం. మార్కెటింగ్ మొదలైన రంగాలకు తన కార్యకలాపాలను విస్తరించాలని నేషనల్ సీడ్స్ కార్పొరేషన్ భావిస్తున్నట్టు తెలుస్తున్నది.

కార్పొరేషన్ చైర్మన్ శ్రీ బి. నాయుడు పత్రికలవారితో మాట్లాడుతూ పంకరణాతి వంగడాలు కూరగాయల విత్తనాలకు సంబంధించి విదేశ మార్కెట్టు ఉండగలదని ఆశాభావం వెలిబుచ్చారు. నేషనల్ సీడ్స్ కార్పొరేషన్ ఈ రంగంలో ప్రాధాన్యత వహించాలని అభిప్రాయ పడుతున్నట్టు ఆయన చెప్పారు.

తరచుగా అనావృష్టికి గురి అవుతున్న ప్రాంతాల అవసరాలను దృష్టిలో పెట్టుకొని కార్పొరేషన్ కొంతమేరకు విత్తనాలను నిల్వ ఉంచాలనే విషయాన్ని పరిశీలిస్తున్నట్టు ఆయన చెప్పారు.

కేరళ బంద్‌లో 150 మందికి గాయాలు

కత్తిపోటువల్ల ఒకని మృతి

త్రివేంద్రం, సెప్టెంబర్ 13—కేరళలో మొన్న బంద్‌కు అనుకూలురు, వ్యతిరేకుల మధ్య జరిగిన 70 ఘర్షణలలో మొత్తంమీద 150 మందికి గాయాలు తగిలినట్టు తక్కువ చేసిన సమాచారం ఆధారంగా రూపొందించిన లెక్కలనుబట్టి తెలుస్తున్నది.

వీరిలో కత్తిపోట్లుతిన్న 15 మందికూడా వున్నారు. కత్తిపోటుతిన్న ఒకవ్యక్తికన్నూరు మృతిచెందాడు.

విపణి వీధి

బులియన్ మార్కెట్

విజయవాడ, సెప్టెంబర్ 13—

వెండి 1 కిలోగ్రాము	362.00
" 10 గ్రాములు	3.65

కొబ్బరికాయలు [1000]

విజయవాడలో	430.00
పాలకొల్లులో	400.00
అమలాపురంలో	380.00

ధాన్యం

అక్కుబళ్ళు	31.13
వెంబర్లు	37.13

బియ్యం

అక్కుబళ్ళు	68.50
వెంబర్లు	75.02

అపరాలు

కందులు	125.00
మినుములు	170.00
పెసలు (కొత్తవి)	115.00
శనగలు	175.00
వేరుశనక్కాయ	103.69
వేరుశనగ పప్పు	162.50
వేరుశనగ నూనె	339.60

మద్రాసు మార్కెట్

(ఓపెనింగ్)

మద్రాసు, సెప్టెంబర్ 13—

వేరుశనగ నూనె	330.00
వేరుశనగ పిండి	39.00
వేరుశనగపప్పు	132.00
ఆముదపు నూనె	265.00

హైదరాబాద్ ధరవరలు

హైదరాబాదు, సెప్టెంబర్ 13—

శ్రీ కె. జయప్రకాష్‌రావు అండ్ కో వారి వద్ద వేటి ధరవరలు తెలిపారు పున్నాయి, ఫోన్ : నెం. 43959)

[ధరలు 100 కే. జి. లకు]

జనుము	245.00	255.0
కందులు	130.00	131.00
కందులు తిన్నవి	120.00	125.0
పెసలు	113.00	120.2
మినుములు	160.00	172
శనగలు	166.00	182.0
ఉలవలు	68.00	72.0
వత్తి గింజలు	60.00	—
పలుకు నూనె	33.50	—
పెద్ద కందిపప్పు	182.00	186.0
చిన్న కందిపప్పు	172.00	175.0
మినపపప్పు	270.00	275.0
పెసరపప్పు	162.00	165.00
సిరి శనగపప్పు	210.00	212.0
ఇలాతికాయ	80.00	90.0
దనియాలు	89.50	90.0
శనగపప్పు	210.00	215.0
నెల్లం	180.00	210.
మిర్చి	190.00	240.0
చింతపండు	280.00	390.0
ఉల్లిగడ్డలు	21.00	29.
గోధుమలు [బస్తి]	135.00	145.0
ఈనుములు	82.00	86.0
నువ్వులు [తెల్లవి]	130.00	195.0
ఎర్ర గోధుమలు	—	—
మక్క గోధుమలు	—	—
ఇలాతి పలుకులు చిన్నవి	125.00	135.0
ఇలాతి పలుకులు పెద్దవి	185.00	290.0
ఆముదాలు	120.00	121.00
శ్రీ తులు	65.00	69.00

విజయవాడ - జై హింద్
గుంటూరు - లక్ష్మీ పిక్చర్ ప్యాలెస్
తెనాలి - అలంకార్
నెల్లూరు - విజయలక్ష్మి
కాకినాడ - ప్యాలెస్ టాకీస్
రాజమండ్రి - శ్రీ కృష్ణా పిక్చర్ ప్యాలెస్
వాల్తేరు - రాజేశ్వరి కళామందిర్
ప్రొద్దుటూరు - రౌనక్





Printed and Published by K. L. N. Prasad at Andhra Printers Ltd. Vijayawada-2
Editor : Narla Venkateswara Rao